నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com





## కర్నూలు | నంద్యాల

మంగళవారం | 23 ఏప్రిల్ 2024 | పేజీలు 8




ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన

### అమాత్యుని ఇలాఖాలో

# అసహనం..!

- నిలువుగా చీలుతున్న డోన్ వైసిపి
- టిడిపిలో చేరుతున్న మంత్రి సన్నిహితులు
- అగ్గిమీద గుగ్గిలం అవుతున్న బుగ్గన వర్గం

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** సరిగ్గా రెండు నెలల క్రితం డోన్ రాజకీయాల్లో ప్రశాంత వాతావరణం. తనకు ఎదురు లేదని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ధీమాతో ఉన్న సమయం.ఆ తరువాత జరిగిన రాజకీయ పరిణా మాల నేపథ్యంలో నియోజకవర్గంలో అమాత్యుల అభిమానుల్లో అసహనం వ్యక్తమవుతోంది. దీని కారణంగా వారు ప్రతిపక్ష

మిగతా 2లో

# నామినేషన్ల జాతర



నామినేషన్ దాఖలు చేస్తున్న మంత్రి బుగ్గన



నామినేషన్ దాఖలు చేస్తున్న కాటసాని రాం భూపాల్‌రెడ్డి



నామినేషన్ దాఖలు చేస్తున్న బాలనాగిరెడ్డి



నామినేషన్ దాఖలు చేస్తున్న రాం పుల్లయ్య యాదవ్

- డోన్ నుండి నామినేషన్లు వేసిన ఆర్థిక మంత్రి బుగ్గన (వైకాపా), కేంద్ర మాజీ మంత్రి కోట్ల
- తెదేపా కర్నూలు ఎంపి అభ్యర్థిగా బస్తిపాడు నాగరాజు
- పాణ్యం అసెంబ్లీ వైకాపా అభ్యర్థిగా కాటసాని
- నంద్యాల తెదేపా ఎంపి అభ్యర్థిగా బైరెడ్డి శబరి
- కర్నూలు ఎంపి కాంగ్రెస్ అభ్యర్థిగా రాంపుల్లయ్య యాదవ్
- ఆళ్లగడ్డ నుండి తెదేపా అభ్యర్థిగా భూమా అఖిలప్రియ
- మంత్రాలయం తెదేపా అభ్యర్థిగా రాఘవేంద్రారెడ్డి,వైకాపా అభ్యర్థిగా బాలనాగిరెడ్డి
- జనంతో కిటకిటలాడిన రహదారులు
- కర్నూలులో ట్రాఫిక్ జాం..ఇబ్బందులు పడ్డ ప్రజలు

2లో

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :**

ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ల ఘట్టం ముగిసేందుకు మరో రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండగా సోమవారం నామినేషన్ల జాతర జరిగింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి. కర్నూలు జిల్లాలో కర్నూలు పార్లమెంట్ స్థానానికి సోమవారం ఐదుగురు నామినేషన్లు దాఖలు చేయగా, 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి 29 మంది నామినేషన్లు దాఖలు చేశారు. నంద్యాల పార్లమెంట్ స్థానానికి 6 మంది నామినేషన్లు దాఖలు చేయగా, 6 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి 19 మంది నామినేషన్లు దాఖలు చేశారు. వైకాపా, తెదేపా నుండే కాకుండా వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఉన్నారు. సోమవారం నామినేషన్లు దాఖలు చేసిన ముఖ్యులలో రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఉన్నారు. డోన్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఇక్కడ ఆయనకు ప్రత్యర్థిగా కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ఉన్నారు. ఇక, కర్నూలు పార్లమెంట్ స్థానం నుండి తెదేపా అభ్యర్థిగా బస్తిపాటి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పి.జి.రాంపుల్లయ్యయాదవ్, నంద్యాల పార్లమెంట్ స్థానానికి తెదేపా అభ్యర్థిగా బైరెడ్డి శబరి నామినేషన్ దాఖలు చేసిన వారిలో ఉన్నారు. ఇక, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ తెదేపా అభ్యర్థిగా ఆళ్లగడ్డ నుండి నామినేషన్ దాఖలు చేశారు. సీనియర్ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పాణ్యం నియోజకవర్గం నుండి వైకాపా అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం ఒక్కరోజే కర్నూలు పార్లమెంట్ స్థానానికి ఐదు మంది నామినేషన్లు దాఖలు చేశారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న బైరెడ్డి శబరి



నామినేషన్ దాఖలు చేస్తున్న బస్తిపాడు నాగరాజు



నామినేషన్ దాఖలు చేస్తున్న భూమా అఖిలప్రియ



నామినేషన్ దాఖలు చేస్తున్న రాఘవేంద్రరెడ్డి

### శ్రీశైల మల్లన్న సేవలో

# మాజీ సీఎం చంద్రబాబు



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దంపతులకు స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు

- సున్నిపెంట హెలీప్యాడ్ వద్ద చంద్రబాబు దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా
- హెలీప్యాడ్ వద్ద ముస్లిం మత పెద్దల ఆశీర్వచనలు
- అధినేతకు ఘన స్వాగతం పలికిన టీడీపీ,జనసేనా, బిజెపీ నాయకులు, కార్యకర్తలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు శ్రీశైలంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. చంద్రబాబు అరెస్టై జైలు నుంచి విడుదల అయ్యాక రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలను సందర్శించారు.అందులో భాగంగా శ్రీశైల క్షేత్రానికి గత డిసెంబర్ 5వ తేదీనే మల్లన్న దర్శనార్థమే రావాల్సి వుండగా తుఫాను ప్రభావంతో ఆ పర్యటన రద్దయింది.ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్ బేగంపేట ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక హెలికాప్టర్లో చంద్రబాబు ఆయన సతీమణి నారా భువనేశ్వరి సున్నిపెంట హెలీప్యాడ్ గ్రౌండ్ కు చేరుకున్నారు.అక్కడ నుంచి ప్రత్యేక కాన్వాయ్‌లో

మిగతా 2లో





స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా

# పది ఫలితాల్లో వెనకబడ్డ కర్నూలు

- రాష్ట్రంలో 62.47%తో 26వ స్థానం
- 30 పాఠశాలలు 100%, 4 పాఠశాలల్లో 0%పాస్..
- 597 మార్కులతో జిల్లా టాపర్ గా వచ్చిన ఇద్దరు విద్యార్థులు



విద్యార్థులు పరీక్షలు రాసుతున్న (ఫైల్‌ఫోటో)

**కర్నూల్ ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో కర్నూలు జిల్లా రాష్ట్రంలో చివరి స్థానంలోనిలిచింది. సోమవారం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ టెన్త్ ఫలితాలను విడుదల చేసింది. రాష్ట్రంలో పార్వతీపురం మన్యం

మిగతా 3లో

### టీడీపీ ప్రభుత్వంలో

## ఉచిత ఇసుక విధానం..



మాట్లాడుతున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** తమ తెలుగుదేశం పార్టీ రాగానే రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని కర్నూలు నియోజపకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరంలోని మౌర్య ఇన్ లోని పరిణయ ఫంక్షన్ హాల్ లో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో

### నాలుగో రోజు 25 మంది అభ్యర్థుల

## నిమినేషన్లు దాఖిలు

- 6 మంది ఎంపి,19 మంది అసెంబ్లీ అభ్యర్థులు
- జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు




నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా మేకల హిమబిందు తన నామినేషన్‌ను కలెక్టర్‌కు అందజేస్తున్న దృశ్యం

# అమాత్యుని ఇలాఖాలో అసహనం..!

(మొదటి పేజీ తరువాయి)

పార్టీలకు చెందిన వారిని, పార్టీ వీడి బయటకు వెళ్తున్న వారిపై దూషణల పర్వం ప్రారంభించారు. ఇందులో ప్రధానంగా వారి వృత్తి, వ్యాపారాలను, కుటుంబాలను ఆధారం చేసుకొని వ్యక్తిగతంగా విమర్శించడం ప్రస్తుతం నియోజకవర్గంలో కనిపిస్తోంది. తనకు తిరుగు లేదని ఆనందంగా ఉన్న సమయంలో డోన్‌లో వైసిపికి పోటీగా తెలుగుదేశం పార్టీ కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డిని రంగంలోకి దింపుతుందన్న ప్రచారం నేపథ్యంలో అమాత్యులు అప్రమత్తమయ్యారు. ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు ఆయన టిడిపిలో తనకు అనుకూలమైన వారి నుంచి సమాచారం సేకరించి పావులు కదపడం ప్రారంభించారు. అయితే ఆయన అనుకున్నట్లు ఏదీ జరుగలేదు. ఫిబ్రవరి 24వ తేదీన డోన్ నియోజకవర్గం నుంచి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి పోటీ చేస్తారని టిడిపి అధికారికంగా ప్రకటించింది. దాంతో టిడిపి అభ్యర్థి హోదాలో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి డోన్ నియోజకవర్గంలో అడుగుపెట్టారు. అయితే మొదట కోట్ల సూర్యకు మద్దతుగా నిలిచేందుకు ఆయన పాత వర్గం నేతలు ముందుకు రాలేదు. అప్పటి వరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న సుబ్బారెడ్డి సైతం పార్టీ అధినేతపైఅలకతో కోట్లసూర్యను కలిసేందుకు రాలేదు. కెయివర్గం కొంత సహకారం అందించింది.ఇది చూసిన రాజేంద్రనాథ్ రెడ్డిలో అప్పటి వరకు ఉన్న ఆందోళన కొంత మేర తగ్గింది. దీంతో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డిలో ఆందోళన రేకెత్తించేందుకు ఆయనపై వ్యక్తిగత ఆరోపణలకు దిగారు. ఆయనకు డోన్‌లో ఇల్లు లేదు, పార్టీకి కార్యాలయం లేదు ఆయన వచ్చి తనేం చేస్తారంటూ విమర్శలు గుప్పించారు. అయితే బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెంట ఇంత కాలం నడిచింది కోట్ల వర్గమే కావడంతో కోట్ల సూర్య సతీమణి కోట్ల సుజాతమ్మ తనదైన శైలిలో తన వర్గం వారితో చర్చలు ప్రారంభించింది. మరో వైపు కెఇ సోదరులు తన వర్గం వారికి కోట్ల వెంట నడవాలని సూచించింది. టిడిపి అధినేత చంద్రబాబు సైతం అప్పటి వరకు ఇన్‌ఛార్జిగా కొనసాగిన మన్నె సుబ్బారెడ్డితో చర్చలు జరిపి ఆయన భవిష్యత్తుకు భరోసా కల్పించారు. ఇదే సమయంలో కోట్ల డోన్‌లో నివాసం ఉండేందుకు ఒక ఇల్లును సైతం తీసుకొని మకాం మార్చారు. ఇదంతా కేవలం వారం, పది రోజుల్లో చకచకా జరిగిపోయింది. ఆ తరువాత కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి తన అనుభవంతో నియోజకవర్గంలో రాజకీయాలు ప్రారంభించారు. ఆయన సతీమణి సుజాతమ్మ తమ వర్గం వారితో జరిపిన చర్చలు సఫలీకృతమయ్యాయి. ఇక వారు వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది. దాంతో టిడిపిలో చేరడానికి వైసిపి నుంచి మూకుమ్మడిగా రావడం ప్రారంభించారు. కోట్ల కుటుంబంపై ఉన్న నమ్మకంతో ఊర్లకు ఊర్లే వైసిపి నుంచి బయటకు రావడం ప్రారంభం కావడంతో డోన్ వైసిపిలో కలకలం రేగుతోంది. బుగ్గన ఆశీస్సులతో చిన్నా, పెద్ద పదవుల్లో ఉన్న వారు కూడా నేను సైతం అంటూ టిడిపిలో చేరేందుకు పరుగులు తీశారు. డోన్ గడ్డపై కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డిని కూర్చోబెట్టడమే తమ లక్ష్యమంటూ వారు బేషరతుగా టిడిపిలో చేరుతున్నారు. తమకు కోట్ల కుటుంబంపై ఉన్న నమ్మకమే తమను ఆయన వెనుక నడిపిస్తోందంటూ పార్టీలో చేరుతున్న వారు చెబుతున్నారు. నియోజకవర్గంలోని డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల నుంచి వందలాది కుటుంబాలు కోట్ల వెంట నడుస్తుండటంతో టిడిపి పరిస్థితి పూర్తి స్థాయిలో మెరుగుపడిరది. బిజెపి కారణంగా ముస్లిం మైనారిటీలు టిడిపి మద్దతునివ్వరని ఆశించినా అది కూడా నిరాశే కావడంతో వైసిపిలో తీవ్ర నిరాశానిస్పృహలు వ్యక్తమవుతున్నాయి. బుగ్గన సమీప బంధువులు సైతం ఆయనకు దూరం కావడంతో టిడిపిలో హుషారు మరింత పెరిగింది. కేవలం 40 రోజుల్లో డోన్ నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు తారుమారయ్యాయి. తనకు తిరుగులేదని భావించిన మంత్రి బుగ్గన ప్రస్తుతం తనకు ఇబ్బందులు తప్పవేమో నన్న పరిస్థితిలో ఉండగా అభివృద్ధి పేరుతో డోన్ నియోజకవర్గాన్ని తిరుగులేని కోటగా మార్చుకున్న బుగ్గనపై గెలవగలనా అని భయంతో అడుగుపెట్టిన కోట్ల సూర్య ఇపుడు విజయం ఖాయమన్న ధీమా కనిపిస్తోంది.

డోన్‌లో రాజకీయ పరిస్థితి అతి తక్కువ కాలంలో తీవ్ర మార్పులు చోటు చేసుకోవడానికి ప్రధాన కారణాలను రాజకీయ విశ్లేషకులు అన్వేషించారు. నియోజకవర్గంలో భారీ అభివృద్ధి పేరుతో మంత్రి బుగ్గన సామాజిక మాధ్యమాలు, తనకు అనుకూల మీడియాలో ప్రచారం చేసుకుంటూ వచ్చారు. ఆయనకు ఎదురు తిరిగిన వారిపై నయానో భయానో వారి నుంచి ఇబ్బందులు లేకుండా చేసుకుంటూ వచ్చారు. మరో వైపు మంత్రికి ఎదురు తిరిగి ఇబ్బందులు పడటం ఎందుకన్న ఉద్దేశ్యంతో మరి కొందరు మౌనం వహించారు. ఒక వేళ తాము ధైర్యం చేసి ఎదురు తిరిగినా తమ వెనుక ఎవరూ లేకపోవడంతో తీవ్ర ఇక్కట్లపాలవుతామన్న భయం నేపథ్యంలో అంతా మౌనం వహించారు. ఈ సమయంలో కోట్ల సూర్య డోన్‌లో అడుగుపెట్టి మంత్రికి వ్యతిరేకంగా ఉన్న వారికి ధైర్యం చెప్పారు. తాను ఉన్నానని వారికి భరోసా కల్పించారు. దాంతో డోన్‌లో జరుగుతున్న పరిణామాలపై వారు కోట్లకు వివరాలు అందించారు. దీంతో బుగ్గన చెప్తున్నఅభివృద్ధి వెనుక ఉన్న వాస్తవాలు, మూడు మండలాల్లో జరిగిన వ్యవహారాలను ఆయన అవగాహన చేసుకున్నారు. వీటిపై తన రాజకీయ అనుభవంతో ప్రతిస్పందిస్తూ ముందుకు సాగుతుండటంతో బుగ్గన వెంట నడిచిన తన పాత వర్గాన్ని ఆకర్షించారు. దాంతో ఒకరొకరుగా బుగ్గన బృందం నుంచి కోట్ల వెంట నడవడానికి వచ్చారు. అతి తక్కువ వ్యవధిలో పరిస్థితిలో పూర్తి స్థాయి మార్పు రావడంతో బుగ్గన వర్గంఅగ్గి మీద గుగ్గిలమవుతోందన్న చర్చ నియోజకవర్గంలోసాగుతోంది. వారిలో అసహనం పెరిగిపోయిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బుగ్గనకు వ్యతిరేకంగా మాట్లాడినా, కోట్లకు మద్దతుగా మాట్లాడిన ఆయన వర్గీయులు సహించలేని స్థితిలో ఉన్నారని ప్రజలు భావిస్తున్నారు. బుగ్గన వెంట నడుతుస్తున్న కార్యకర్తలే కాకుండా కొందరు బుగ్గనను అభిమానించే కొందరు అధికారులు సైతం తీవ్రంగా స్పందిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్వయంగా అమాత్యులే కోట్ల కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. అంతేగాక తనను వీడి వెళ్తున్న వారిని సైతం బెదిరించే క్రమంలో మాట్లాడుతూ వారికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని హెచ్చరిస్తున్నారన్న భావన వ్యక్తమవుతోంది. ఆయన ఒక్కరే కాకుండా ఓ అధికారి పత్రికా విలేఖరిపై విరుచుకుపడిన వార్త కూడా చర్చనీయాంశంగా మారింది.తననకు బదిలీ చేయిస్తున్నావటగా, ఉత్తర్వులు నీవే తెచ్చావా అంటూ అందరిలో వ్యంగంగా మాట్లాడటం వెనుక అసహనమే కారణమని ప్రజల్లో అభిప్రాయంగా ఉంది. ఇదిలా ఉండగా తన కారణంగా అనేక ఇబ్బందులు పడిన వారిని ఇపుడు ఆయన బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారు. వారికి ఫోన్ చేసి ఇంత వరకు జరిగింది మర్చిపోయి తనకు సహకరించాలంటూ బతిమిలాడుతున్నారన్న కాల్ రికార్డింగ్స్ ఇపుడు నియోజకవర్గంలో హల్‌చల్ చేస్తున్నాయి. మొత్తం మీద డోన్ నియోజకవర్గంలో అసహనంతో ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు, కోట్ల అభిమానులకు ఏదో ఒక రూపంలో హెచ్చరికలు వస్తున్న నేపథ్యంలో ముందుముందు రాజకీయాలపై అప్రమత్తంగా ఉండాలని టిడిపి మద్దతుదారులు భావిస్తున్నారు.

# నామినేషన్ల జాతర

(మొదటి పేజీ తరువాయి)

కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి ఆరు మంది నామినేషన్లు దాఖలు చేశారు. పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం నుండి ముగ్గురునామినేషన్లుదాఖలు చేయగా, సిపిఎంకు చెందిన గౌస్‌దేశాయ్ ఇండియా కూటమి నుండి నామినేషన్ దాఖలు చేశారు. పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఆరు మంది నామినేషన్లు



పాణ్యం అసెంబ్లీ ఇండియా కూటమి అభ్యర్థిగా నామినేషన్ వేసిన గౌస్ దేశాయ్

దాఖలు చేశారు. వైకాపా అభ్యర్థిగా కంగాటి శ్రీదేవి నామినేషన్ దాఖలు చేసిన వారిలో ఉన్నారు. కోడుమూరు అసెంబ్లీ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పరిగెల మురళీకృష్ణ నామినేషన్ దాఖలు చేయగా, మరో నలుగురు నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఉన్నారు. ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి బి.జయనాగేశ్వరరెడ్డి (తెదేపా),బుట్టారేణుక (వైకాపా)తో పాటుమరోఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారు. మంత్రాలయం నుండి ఎల్లారెడ్డి బాలనాగిరెడ్డి (వైకాపా), ఎన్. రాఘవేంద్రరెడ్డి (తెదేపా), ఆదోని నుండి ఎల్లారెడ్డి సాయిప్రసాదరెడ్డి (వైకాపా), ఆలూరు నుండి బి.వీరభద్రగౌడ్ (తెదేపా), గిరిమల్లేష్ గౌడ్ (తెదేపా) నుండినామినేషన్లు దాఖలు చేసినవారిలో ఉన్నారు.

**కర్నూలు నగరంలో ట్రాఫిక్ జాం:** నామినేషన్ల ఘట్టం మరో రెండు రోజుల్లో ముగియబోతున్న నేపథ్యంలో సోమవారం వైకాపా, తెదేపా అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు తరలిరావడంతో కర్నూలు నగరంలో ట్రాఫిక్ జాం అయ్యింది. నామినేషన్లు వేసిన నేతలు బలప్రదర్శన చేయడంతో కర్నూలు నగరంలో ట్రాఫిక్ అస్తవ్యస్తం అయ్యింది. కలెక్టరేట్‌తో పాటు కొండారెడ్డిబురుజు సమీపంలోని ఆర్డీఓ కార్యాలయం (కోడుమూరు), కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ (కర్నూలు అసెంబ్లీ) అభ్యర్థులు నామినేషన్లు వేయాల్సి ఉండటంతో నగరంలోని అన్ని రహదారులు ట్రాఫిక్‌తో కిటకిటలాడాయి. సాయంత్రం 3 గంటల వరకు కూడా నగరంలోని రహదారుల్లో ట్రాఫిక్ సాధారణ స్థితికి చేరుకోలేదు. ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. నగరంలోని ఒక మూల నుండి మరో మూలకు చేరుకునేందుకు గంటపైనే సమయం తీసుకుంది. సాధారణ రోజుల్లో 10 నుండి 15 నిముషాల్లో ఇది పూర్తవుతుంది. నామినేషన్లకు మరో రెండు రోజులు గడువుండగా, చివరిరోజైన 25వ తేదీ నగర వాసులకు మరిన్ని కష్టాలు తప్పకపోవచ్చు. ఒకవైపు తీవ్రమైన ఎండలు... మరోవైపు ట్రాఫిక్ జాంతో ప్రజలు నరకాన్ని చూడాల్సి వచ్చింది.

## టీడీపీ ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానం: టీజీ భరత్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రంగాలు వైసీపీ పాలనలో కుదేలైపోయాయన్నారు. భవన నిర్మాణ సామాగ్రి, ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే ఇసుక ఉచితంగా అందిస్తామన్నారు. భవన నిర్మాణ కార్మికులకు అన్ని విధాల అండగా ఉంటామన్నారు. ఇక తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకవస్తామన్నారు. కులం, మతం చూడకుండా ప్రజలందరూ ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి అర్షద్, టీడీపీ నాయకులు బొల్లెద్దుల రామక్రిష్ణ, దేవా పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న సేవలో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు

(మొదటి పేజీ తరువాయి)

రోడ్డుమార్గాన శ్రీశైలం చేరుకున్నారు.మార్గ మధ్యలోని సాక్షి గణపతి ఆలయాన్ని,బయలు వీరభద్రస్వామి ఆలయంలో ముందుగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం దేవస్థానం అతిథి గృహానికి చేరుకొని అక్కడి నుండి శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనార్థమైఆలయంవద్దకుచేరుకున్నవారికి అధికారులు, అర్చక స్వాములు, టీడీపీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సాదర స్వాగతం పలికారు.స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనలు వల్లించగా దేవస్థానం ఏఈఓ హరిదాస్ శేష వస్త్రం,లడ్డు ప్రసాదాలతో సత్కరించారు.అనంతరం ఆయన తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. అంతకంటే ముందు హెలిప్యాడ్ గ్రౌండ్ వద్ద శ్రీశైల నియోజకవర్గం మాజీఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికారు.అక్కడే భారీగా చేరుకున్న టీడీపీ,జనసేన,బీజేపీ శ్రేణులు ఆయనకు పూలతో ఘన స్వాగతం పలికారు. చంద్రబాబువెంటమాజీ మంత్రులు ఏరాసు ప్రతాపరెడ్డి, కాల్వ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్,నియోజకవర్గ టీడీపీ నాయకులు వై.యుగంధర్ రెడ్డి,బన్నూరు రామలింగారెడ్డి, మండల టీడీపీ నాయకులు ఉమామహేశ్వరరావు, జంకె సుబ్బారెడ్డి,గుండయ్య యాదవ్,ప్రవీణ్ తేజ, సుబ్బారావు,మీనీగా శ్రీనివాసులు,ఆలేటి మల్లికార్జున,నాగేల్ల సురేష్, రూఫస్,సామెల్ రాజ్,చిన్నబాబు,ప్రేమ్ కుమార్ మల్లేష్,జనసేన నాగ సాయిరాం బిజెపి నాయకులు సోమిశెట్టి మల్లికార్జునరావు,గెల్లి వెంకటేశ్వర్లు,మల్లికార్జున తదితరులుఉన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు జావిద్ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు చంద్రబాబు నాయుడుకి హెలిప్యాడ్ వద్ద ఆశీర్వచనలు అందజేశారు. ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.



ఎమ్మెల్యే అభ్యర్థులకు బి-ఫారంలు అందజేస్తున్న చంద్రబాబు

**శ్రీశైలంలో నలుగురు ఎమ్మెల్యే అభ్యర్థులకు బిఫారాలను అందజేసిన చంద్రబాబు :** రానున్న ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను ఎంపిక చేసి వారికి బి ఫారాలను కూడా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అందజేశారు. ఈమేరకు నియోజకవర్గ పరిధిలో వారు నామినేషన్ పత్రాలను కూడా దాఖలు చేశారు.కాగా శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి చంద్రబాబు నాయుడు శ్రీశైలంలోనే బి ఫారం అందజేశారు.అలాగే బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, అనంతపురం రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు,కదిరి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ లకు కూడా ఆయన బిఫారాలను అందజేశారు.

# మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే జగనన్నను గెలిపించుకోవాలి

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే పేదవాళ్ళ అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలంటే మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల లో ఫ్యాన్ గుర్తుకు 2 ఓట్లు (ఎంపీ, ఎమ్మెల్యే) వేయాలని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ తనయుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని మంగంపల్లి కాషాపురం బింగిదొడ్డి గ్రామాలలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సచివాలయాల, గృహ సారథుల కన్వీనర్ దేశాయ్ షమీర్ కుమార్ రెడ్డి జెడ్పిటిసి సుంకన్నలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి అవ్వ తాతలను పలకరించి, అక్కాచెల్లె మ్మలను,వృద్ధులను ఆప్యాయంగా పలకరించి పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి అమ్మకు ఒక ఓటు ఎంపీ బివై రామయ్యకు ఒక ఓటు ప్రతి ఒక్కరూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు శ్రీనివాసులు, రాజు వెంకట్ రాముడు ,కృష్ణుడు, దస్తగిరి, చంద్ర, మండల వైకాపా నాయకులు శ్రీరామ్ రెడ్డి, నర్సింగ్ అశోక్ కుమార్ రెడ్డి,



కొత్తూరు వెంకటేశ్వర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ మాలిక్ భాష, పట్టణ కన్వీనర్ వెంకట్ నాయుడు, నరసాపురం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సుంకిరెడ్డి, వెంకటేశ్వర్లు, రత్నపల్లి, యాదరాళ్ల గ్రామం వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు వెల్దుర్తి మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## 24న వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని నామినేషన్

**పెద్ద ఎత్తున వైకాపా నాయకులు, కార్యకర్తలు తరలిరావాలి..గంగుల ప్రభాకర్ రెడ్డి**




రాష్ట్ర జిల్లా వనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగులనానిఈనెల 24న బుధవారం నామినేషన్ వేయనున్నారని రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని వైకాపా కార్యాలయంలో సోమవారం విలేకరులతోఆయన మాట్లాడుతూ,నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, గంగుల కుటుంబాల శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో తరలిరావాలనీ ఆయన పిలుపునిచ్చారు.

## భూమా భార్గవ్ రామ్ సమక్షంలో టిడిపిలో చేరిన 40 కుటుంబాలు



**ఆల్లగడ్డ,మేజర్ న్యూస్ :** రుద్రవరం మండలం చిత్రేనిపల్లె గ్రామంలో వైసిపి పార్టీకి చెందిన మలికే చిన్మయ,మలికే నాగయ్య, మలికే శ్రీనివాసులు, మల్లికే భూపతి, కామిని బాలయ్య, కామిని బాలరాజు, కామిని నారాయణ, కామిని నాగేంద్ర, కామిని గుర్రప్ప, బాల్ నరసింహుడు, జాండ సుబ్బరాయుడు, కొమ్ము ఓబులేసు, గువ్వల వెంకట నరసయ్య, గువ్వల నరసింహ, దొడ్డి నరసయ్య, గోపు సుబ్బారావు వీరితోపాటు 40 కుటుంబాలు ఆళ్లగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు భార్గవ్ రామ్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీలో సోమవారము చేరారు.వారికి కండువా కప్పి భార్గవ్ రామ్ పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లోభూమా అఖిలప్రియ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యువ నాయకులు భార్గవ్ రామ్ కోరారు.

## పట్టణంలో ఎస్వీ జగన్ ఇంటింటి ప్రచారం



. ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పాతూరు వీధిలో నంద్యాల విజయ డైరీ చైర్మన్ ఎస్వీ జగన్ మోహన్ రెడ్డి సోమవారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో కుటుంబాలకు జరిగిన సంక్షేమం గురించి వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఆళ్లగడ్డ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగులనాని,నంద్యాల వైకాపా పార్లమెంట్ అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డి నీ గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సిద్ధం రెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, రామచంద్రారెడ్డి, చక్రపాణి రెడ్డి, కౌన్సిలర్ నరసింహులు పాల్గొన్నారు.

## బీ-ఫారంను దాఖలు చేసిన టీడీపీ అభ్యర్థి బీవీ



నామినేషన్, బీఫాంను దాఖలు చేస్తున్న టీడీపీ అభ్యర్థి బీవీ

**ఎమ్మిగనూరుటౌన్,మేజర్న్యూస్ :**ఎమ్మిగనూరు ఉమ్మడి టీడీపీ అభ్యర్థి బీవీ.జయనాగేశ్వరరెడ్డితన3వసెట్ నామినేషన్తో పాటు, బీఫాంను ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిరంజీవికు దాఖలు చేశారు. అలాగే ఆయన సతీమణి బీవీ నిత్యాదేవి తరుపున 3వ సెట్ నామినేషన్ పత్రాలను టీడీపీ నాయకులు దాఖలు చేశారు. అనంతరం బీవీ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, ప్రజల ఆశీస్సులతో బీఫాం దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. ఎమ్మిగనూరు ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## జగన్ ఓ నమ్మక ద్రోహి.. ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రం సర్వనాశనం

**గారడీ చేసే మంత్రి బుగ్గనను సాగణంపేందుకుప్రజలు సిద్ధం కండి..కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి**

**ప్యాపిలి, మేజర్ న్యూస్ :** వైకాపా ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని, సీఎం జగన్ ఓ నమ్మకద్రోహి అని డోన్ నియోజకవర్గ తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గుడిపాడు, హెచ్ఆర్ పల్లి గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి గారడి మాటలతో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఎద్దేవా చేశారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆర్థిక మంత్రి బుగ్గనను ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కుమారుడని ప్రజలు అవకాశం ఇస్తే ఒక ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేశారాని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వై. నాగేశ్వరావుయాదవ్,మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, టీడీపీ మండల్ అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, టీడీపీ సీనియర్ నాయకులు లక్కసాగరం లక్ష్మి రెడ్డి, కోట్ల శ్రీనాథ్ రెడ్డి, ఎరగుంట్ల పల్లి బత్తుల రమేశరెడ్డి, చంద్రపల్లి ఆచారి, నల్లమేకలపల్లి రాజశేఖర్, జక్కాసానికుంట్ల ఆదిరెడ్డి, జయరాముడు, మామిళ్లపల్లి మోహన్,బీజేపీ నాయకులు దామోదర్ నాయుడు, కె. సి. మద్దిలేటి, జనసేన సురేంద్ర,పోతుదొడ్డి పుల్లారెడ్డి, పెద్దపాయి సుధాకర్ రెడ్డి, రాచర్ల రజిని, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గుడిపాడువెంకటరెడ్డి,ఓబిలేసు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన కొండపేట మైనారిటీ యువకులు



పార్టీలో చేరిన కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లె, మేజర్ న్యూస్ :** బనగానపల్లె పట్టణం, కొండపేట పెద్ద పీర్ల చావిడి దగ్గర జరిగిన చేరికల కార్యక్రమంలొ వాలంటీర్ మరియు వైసీపీ మైనారిటీ యువకులు , కార్యకర్తలు వాలంటీర్ చోటు, ఇంతియాజ్, ఖలీల్, యూసఫ్, మోహద్దీన్, ఇమ్రాన్, ఇలియాస్, జాకీర్, అబ్దుల్, ఇరాన్, మా భాషా, ఖాజా తదితర 15 కుటుంబాలు వైసీపీని వీడి బీసీ జనార్ధన్ రెడ్డిపై నమ్మకంతో టిడిపిలోచేరడంజరిగిందివారికి బీసీ జనార్ధన్ రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారుచేరిన మైనారిటీ నాయకులు మాట్లాడుతూ మైనార్టీల పక్షపాతి బీసీ జనార్ధన్రెడ్డి, ముస్లిం పేద ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారలు అందిస్తాము హామీ ఇచ్చారు. గత ఐదు సవంత్సరాలుగా బనగానపల్లె నియోజకవర్గంలో అభివృద్ధి అనేది లేదు.దూలహన్ పథకం, రంజాన్తోఫా లాంటి పథకాలను రద్దుచేసి పేద మైనారిటీ ప్రజలను వంచించిది వైసీపీ ప్రభుత్వం. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ 6 పథకాలకు ఆకర్షతులై మరియు బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందాలి అంటే బీసీ జనార్ధన్ రెడ్డి గారి వలెనే అవుతుంది అని టీడీపీలో చేరడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలొ బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కొంతమంది వైసీపీ నాయకులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ నీటి కుళాయిలు ధ్వంసం చేస్తూ పేద ముస్లిం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు, ప్రజలను, టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే సాహించేది లేదు అని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం పట్టణ అభివృద్ధిని తుంగలోకి తొక్కిందని ఆరోపించారు. వేల మంది నిరుద్యోగులు అభివృద్ధి లేక, పరిశ్రమలు రాక ఉద్యోగాలు లేక యువత నిరుద్యోగులు గా మిగిలిపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం మరియు గౌరవం కల్పిస్తాము అని బీసీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలొ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో వెనకబడ్డ కర్నూలు

**(మొదటి పేజి తరువాయి)**

జిల్లా 87.47 శాతంతో మొదటి స్థానంలో నిలువగా 62.47 శాతంతో కర్నూలు జిల్లా రాష్ట్రంలో చివరిగా 26వ స్థానంలో నిలిచింది. జిల్లాలో మొత్తంగా 31181 మంది విద్యార్థులు పదో తరగతి చదవగా 30802 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 16276 బాలురు పరీక్షలు రాయగా 9313 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 14526 మంది బాలికలు పరీక్షలకు హాజరు కాగా 9929 మంది విద్యార్థినులు పాసయ్యారు. జిల్లాలో30 పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించాయి. 4 పాఠశాలలు జీరో (0) శాతం పాస్ శాతంతో కనీసం పాస్ కాకుండా వెనుకబడ్డాయి. ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలు 97.58 శాతం ఉత్తీర్ణతతో తమ సత్తాను చాటాయి. ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలలో 42. 22 శాత ఉత్తీర్ణతతో వెనుకబడ్డాయి. జిల్లాలో అత్యధికంగా 597 ఇద్దరు విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. గత సంవత్సరంతో పోలిస్తే పదో తరగతి పరీక్షల ఫలితాల్లో రెండు ఉత్తీర్ణత పెరిగినా రాష్ట్రంలో మాత్రం వెనకబాటుకు గురింది.

## నాలుగో రోజు 25మంది అభ్యర్థుల నామినేషన్లు దాఖలు

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :**

సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాలుగో రోజు సోమవారం 25మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారని ఇందులో నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గానికి 6, అసెంబ్లీ నియోజకవర్గాలకు 19మంది అభ్యర్థులు తమ నామినేషన్లను సంబంధిత పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు సమర్పించారని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**17– నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం :** తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బైరెడ్డి శబరి, స్వతంత్ర అభ్యర్థులుగా వెంకటరమణ, మల్లెశ్వరుడు, పుష్పావతి, శివకుమార్లు తమ నామినేషన్లు దాఖలు చేయగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకల హిమబిందులు నామినేషన్లు దాఖలు చేశారు.

**134– ఆళ్ళగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం :** తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా అఖిలప్రియ, నీతి నిజాయితీ పార్టీ అభ్యర్థి చుందూరు వెంకటరమణ, ప్రజాఏక్తా పార్టీ అభ్యర్థి ముక్కమల్ల కృష్ణారెడ్డిలు తమ నామినేషన్లు దాఖలు చేశారు.

**135 – శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం :** తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్రెడ్డి రెండు సెట్లు దాఖలు చేయగా, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి పల్లె చంద్రశేఖర్, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అభ్యర్థిమహమ్మద్ యూనిష్, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక అభ్యర్థి చింత నాగేశ్వరరావు రెండు సెట్లు దాఖలు చేశారు.

**136 – నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం :** తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జయసూర్య, బండి జయరాజు, వైయస్సార్ సీపీ అభ్యర్థి ధారా సుధీర్, స్వతంత్ర అభ్యర్థి బాలరాజులు తమ నామినేషన్లను దాఖలు చేశారు.

**139– నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం :** తెలుగుదేశం పార్టీ తరపున యాపరాల్ల లక్ష్మీ నరసమ్మ, ఎన్ఎండి ఫరూక్లు తమ నామినేషన్లను దాఖలు చేశారు.

**140 – బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గం :** స్వతంత్ర అభ్యర్థులుగా కునుదుల వెంకటరెడ్డి, ఎర్రగుడి మధుకృష్ణ, గోగుల సుగుణమ్మలు తమ నామినేషన్లు దాఖలు చేశారు.

**141 – డోన్ అసెంబ్లీ నియోజకవర్గం :** వైయస్సార్ పార్టీ తరపపున రెండు సెట్లు బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి, స్వతంత్ర్య అభ్యర్తిగా ఆవుల మహేష్, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాశ్రెడ్డిలు తమ నామినేషన్లను ఆయా ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అందజేశారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



ఇసుక ట్రాక్టర్లు పోలీసు స్టేషన్ ఆవరణంలో ఉంచిన దృశ్యం

**హొళగుంద,మేజర్న్యూస్ః** హొళగుంద మండలం మార్లమడికి గ్రామ సమీపంలో ఉన్న హగరి వేదావతి నది నుండి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుండగా ఎస్ఐ పెద్దయ్యనాయుడు,పోలీసుసిబ్బంది నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు.ఎలాంటి అనుమతి లేకుండా మార్లమడికి నుండి కోగిలతోట మార్గం నుండి ఇసుక అక్రమంగా ట్రాక్టర్లు తరలిపోతున్నట్లు ఇటివలే పత్రికలో వార్తలు ప్రచురితమైనప్పటికి పోలీసులు తనిఖీలు చేస్తున్నారు.ఇసుకను అక్రమంగా తరలిస్తే పట్టుకుని ట్రాక్టర్లను సీజ్ చేసి చర్యలు తీసుకుంటామని సోమవారం ఎస్ఐ పెద్దయ్యనాయుడు విలేకరులకు తెలిపారు.

## కర్రతో దాడి..వ్యక్తి మృతి



మృతి చెందిన వ్యక్తి

**మిడ్తూరు,మేజర్న్యూస్ :** మిడ్తూరు మండల పరిధిలోని నాగలూటి గ్రామంలో పెద్దనాన్న కొడుకుల మధ్య ఇంటి దగ్గర కారు పార్కింగ్ విషయంలో గొడవ జరుగగా, అన్న కుమారుడు కర్రతో దాడి చేయగా తోపులాటలో కింద పడి మృతి చెందినట్లు ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. మిడ్తూరు ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు నాగలూటి గ్రామంలో కట్టుబడి కృష్ణ మరియు తమ్ముని కుమారుడు చంద్రబాబు కారు పార్కింగ్ విషయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. కారు ఇక్కడ పెట్టవద్దని కృష్ణ వాధించగా చంద్రబాబుకు కృష్ణకు జరిగిన ఘర్షణలో కృష్ణ వెనుకకు పడిపోయి కృష్ణకు ఎడమ వైపు తలకు గాయం కావడంతో అక్కడికక్కడే చనిపోయినట్లు ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. ఎస్ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో బాలికల జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ

**వెల్దుర్తి మేజర్ న్యూస్:** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వెల్దుర్తి బాలికల జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థిని వడ్డే జయసుధ6 మార్కులకు గాను 583 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచారు. కురువ హారిక 573 మార్కులు సాధించి మండలంలో మూడవ స్థానంలో నిలిచారు. మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థిని జలపాటి చైతన్య 50078 మార్కులు సాధించి మండలంలో రెండవ టాపర్గా నిలిచారు. ఈ పాఠశా లలో 19 మంది విద్యార్థినీలు పరీక్ష రాయగా 97 మంది పాసవగా ఇందులో 83 మంది ఫస్ట్ క్లాస్లో పాస్ అవ్వగా 12మంది సెకండ్ క్లాసులో పాస్ అవ్వగా ఇద్దరు తరుడు క్లాసులో పాస్ అయ్యారు. 31 మంది విద్యార్థినీలు 500కు పైగా మార్కులు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు.





సూర్య



## పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన గిరిజన ప్రతిభ పాఠశాల విద్యార్థులు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం ఐటీడీఏ పరిధిలోని ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ ఎన్.జి.కిషోర్ బాబు తెలిపారు.44 మంది విద్యార్థులకు గాను అందరూ ఉత్తీర్ణులై 100 శాతం రిజల్ట్ సాధించారని,ఎ గ్రేడులో 42 మంది, ఇద్దరు విద్యార్థులు బి గ్రేడ్ సాధించారన్నారు.పల్నాడుకు చెందిన అంజిబాబు నాయక్,బ్రహ్మ నాయక్ 574,వీరేంద్రనాయక్, గోపాల్ నాయక్ 572 మార్కులు, అనంతపురం జిల్లాకు చెందిన అరవింద నాయక్,రాము నాయక్ 563 మార్కులు సాధించారన్నారు. **ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 56 శాతం ఉత్తీర్ణత :** శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు 56 శాతం ఉత్తీర్ణత పొందినట్లుహెచ్ఎంఈశ్వరిబాయి తెలిపారు .ఎస్.కె అష్రఫ్ అలీ 551,డి.హసన్ 549, రాఘవి548 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలైన జెడ్పి,ఎస్టీ, బిసి, శ్రీశైలమాత, డిఏవి తదితర పాఠశాల విద్యార్థులు ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు.

## ముస్లింలను ఆదరించింది టీడీపీనే..టీడీపీ అభ్యర్థి బీవీ

టీడీపీ చేరిన ముస్లిం మహిళలు



టీడీపీలో చేరిన వారికి కండువా వేస్తున్న టిడిపి అభ్యర్థి బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ముస్లింలను ఆదరించి వారి అభివృద్ధి కృషి చేసింది తెలుగుదేశం పార్టీనేనని ఎమ్మిగనూరు టీడీపీ అభ్యర్థి బీవీ.జయనాగేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక 9వ వార్డుకు చెందిన తటస్థ మహిళలు మస్తాన్ బి, హసీనా, రాబియా, శేఖన్‌బి, సలిమ, మాబ్బి, షాజ , అయిష, మొహమ్మద్ బి, దూద్ పీర వారి అనుచరులు బీవీ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈసందర్భంగాబీవీమాట్లాడుతూ..చంద్రబాబు ప్రభుత్వం హయాంలో ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అందరి భవిష్యత్తు బాగుండాలంటే మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అనంతరం పార్టీలోచేరినవారుమాట్లాడుతూ మహిళల జీవితాల్లో వెలుగు నింపేందుకు చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సెక్స్ పథకాలకు ఆకర్షితులైతాము పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. టీడీపీ విజయానికి తామంతా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తురేగల్ నజీర్ అహమ్మద్, రంజాన్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను గాలికి వదిలేసిన వైకాపా ప్రభుత్వం.. బీసీ ఇందిరమ్మ

**బనగానపల్లె, మేజర్ న్యూస్ :** రైతుల సమస్యలను పట్టించుకోవటంలో ఘోరంగా విఫలం అయింది ఈ అసమర్థ ప్రభుత్వం అని బనగానపల్లె టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బనగానపల్లె తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంజామల మండలం, గిద్దలూరు గ్రామంలో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బీసీ ఇందిరా రెడ్డి, బీసీ క్షీర రెడ్డి పాల్గొన్నారు. వారికి స్థానిక టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజా వేదికను బీసీ ఇందిరా రెడ్డి గారు ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రైతులకు ఇన్పుట్స్ సబ్సిడీలు, సాంకేతిక పనిముట్లు ఇవ్వక, సరైన గిట్టుబాటు ధరలు లేక నాలుగున్నారేళ్లుగారైతులు ఇబ్బందులుపడుతూనే ఉన్నారుఅని ఆరోపించారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వం వస్తే రైతులను అన్ని విధాలుగా ఆదుకొని వారికి అన్నదాత పథకం ద్వారా రాష్ట్రంలలో ని ప్రతి రైతుకు ఏడాదికి 20,000 రూపాయల ఆర్థిక సాయం అందించాలని తెలుగుదేశం నిర్ణయించిందని తెలిపారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ చూసిన యువత నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రతి సంవత్సరం జనవరి ఒకటవ తేదీన జాబ్ క్యాలెండర్



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీసీ ఇందిరమ్మ

వదులుతా అని మాట తప్పిన అసమర్థ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే యువగళం పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని 20 లక్షల నిరుద్యోగులకు ఉపాధి, మరియు ప్రతి నిరుద్యోగికి 'యువగళం నిధి' కింద నెలకు 3000 రూపాయలను తెలుగుదేశం అధికారంలోకి రాగానే ఇస్తుంది అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా 6 భవిష్యత్తు గ్యారంటి పథకాల గురించి ప్రజలకు బీసీ ఇందిరా రెడ్డి రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

## మళ్లీ ఆశీర్వదిస్తే..ఆదోని ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటా

- ఇప్పటికే అన్నివిధాలా ఆదోనిని ఎంతో అభివృద్ధి చేశాం
- వైసీపీ అభ్యర్థి సాయిప్రసాద్ రెడ్డి



సాయిప్రసాద్ రెడ్డి, పక్కన యువనేత జయమనోజ్ రెడ్డి.

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ నాపై చూపిస్తున్న అభిమానం, అప్యాయతలు ఎనలేనివి. నామీద నమ్మకం ఉంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలందరి ఆశీస్సులతో మళ్లీ నాలుగవసారి ఎమ్మెల్యేగా గెలిచి ఖచ్చితంగా ఆదోని ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటాను అని ఆదోని ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి వై. సాయిప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం నామినేషన్ వేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యేగా ఏ గ్రామానికి వెళ్లినా ప్రతి ఒక్కరూ తమ సోదరుడిలా ఆదరాభిమాలతో తనని స్వాగతిస్తున్న తీరు ఎంతో సంతోషాన్ని.. ధైర్యాన్ని కలిగిస్తోందన్నారు. ఇప్పటికే ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆదోని నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపించామని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీ నిర్మాణం, బైపాస్ రోడ్డు పనులు జరుగుతున్నాయని తెలిపారు. పట్టణంలో వీధివీధినా సీసీ రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్, పార్కుల సుందరీకరణ, నాడు నేడుతో ప్రభుత్వ స్కూళ్ల ఆధునీకరణ ఇలా..ఎన్నెన్నో చేశామన్నారు. ఆదోనిలో చేయవలసిన అభివృద్ధి పనులు ఇంకా మిగిలి ఉన్నాయి. తనని నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే...మిగిలిన పనులనుకూడా పూర్తిచేసి ఆదోని నియోజకవర్గాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ పెత్తనం చెలాయిస్తానంటే ఆదోని ప్రజలు అంగీకరించే పరిస్థితిలో లేరన్నారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థి తనపై లేనిపోని అభాండాలు, పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటి వరకూ హిందువులు, ముస్లింలు అన్నదమ్ములులాగా కలిసిమెలిసి ఉన్నారు. ప్రశాంతంగా ఉన్న ఆదోనిలో మళ్లీ వారిమధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉందని ఆరోపంచారు. వారి మాయ మాటలను ఎవ్వరూ నమ్మవద్దని ప్రజలకు సాయిప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో పేద, మధ్యతరగతి ప్రజల్లో సంతోషం, ఆనందం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. పేదలకు మేలు జరగడంతో తాను ఏ గ్రామానికి వెళ్లినాసాదరంగా,సంతోషంతోస్వాగతంపలుకుతున్నారని తెలిపారు. సమయానికి సాగు పెట్టుబడి సాయం అందుతుందని రైతన్నలు, పెన్షన్లు,వైఎస్సార్ఆసరా,అమ్మఒడి,చేయూతతో ఆర్థికంగా తోడ్పాటు అందిందని మహిళలుచెబుతుంటేఎంతోగర్వంగా అనిపిస్తోందన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు ఎదురుగా ఉన్న బటన్‌నొక్కి అత్యధిక మెజార్టీతో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను సాయిప్రసాద్ రెడ్డి కోరారు. తన నామినేషన్ కార్యక్రమాన్ని భారీగా హాజరయ్యి జయప్రదం చేసిన ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, న్యాయవాదులు ఉన్నారు.

## రాజ్యాధికారంలో భాగస్వామ్యం సాధిద్దాం..డాక్టర్ నాగన్న



**పాములపాడు, మేజర్ న్యూస్ :** కులాల వారీగా బీసీలకు సామాజిక రాజకీయంగా దక్కాల్సిన హక్కులు దక్కడం లేదని అన్నారు. డాక్టర్ నాగన్న సోమవారం ఆయన మండల కేంద్రంలో ప్రజాసంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. బీసీలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేదని కులగనన జరిగితే చట్టసభల్లో రిజర్వేషన్లు అడిగే అవకాశం ఉంటుందని అప్పుడు బీసీల జనాభా లెక్కల ప్రకారం పార్లమెంట్లో దాదాపు 272 మంది బీసీ ఎంపీలు ఉండాల్సిందేనన్నారు కానీ ఐదు ఆరు శాతం జనాభా ఉన్న అగ్రవర్ణాలే ఆ స్థానాలకు ఆక్రమించుకొని ఆధిపత్యాన్ని కొనసాగుతున్నాయని బీసీలకు విద్య ఉద్యోగాలలో బీపీ మండల్ సిఫారసు చేసిన 27% రిజర్వేషన్లు కూడా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు బీసీ ఎస్సీ ఎస్టీలకు న్యాయం జరగాలని అనేక కమిషన్లు చెప్పినప్పటికీ జనాభా కులగనన సక్రమంగా లేదని మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గట్టు శంకర్ గౌడ్ ఎలా గౌడ్ వేణుగోపాల్ షర్ఫుద్దీన్ స్వాములు రామకృష్ణ వాసు తదితరులు పాల్గొన్నారు.

## 20 మంది వాలంటీర్లు రాజీనామా

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు మద్దతుగా వై.యస్‌జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలనే ఆశయంతో పాములపాడు మండల పరిధిలోని తుమ్మలూరు పంచాయతీకి సంబంధించిన దాదాపు 20 మంది వాలంటీర్లు తమ ఉద్యోగాలకు జడ్పిటిసి జ్యోతి రామలింగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీనామా చేసి డాక్టర్ సుధీర్ ధార విజయానికి మద్దతుగా నిలిచారు ఈ కార్యక్రమంలో తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద్ పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో శ్రీశాంతినికేతన్ విద్యార్థుల ప్రభంజనం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** సోమవారం ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీశాంతినికేతన్ విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించారు. సి.స్పందన అనే విద్యార్థిని 589 అత్యదిక మార్కులు సాధించగా,587,588 మార్కులతో ఇద్దరు విద్యార్థులు తర్వాతి స్థానాల్లో నిలిచారు. మొత్తం పరీక్షకు 242 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 150 మంది విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించారు. అలాగే 550 మార్కులకు పైగా 70 మంది విద్యార్థులు, 560 మార్కులకు పైగా 48 మంది విద్యార్థులు, 570 మార్కులకు పైగా 28 మంది విద్యార్థులు, 580 మార్కులకు పైగా 10మంది విద్యార్థులు ఘనవిజయం సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులందరికీ శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సుధాకర్ అభినందనలు తెలియజేశారు..

## భావసార క్షత్రియ ప్రెసిడెంట్‌గా షణ్ముఖరావు ఏకగ్రీవ ఎన్నిక

**నంద్యాలటౌన్,మేజర్‌న్యూస్:**నంద్యాలభావసారక్షత్రియ ప్రెసిడెంట్ గా షణ్ముఖరావును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నంద్యాల శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానం నందు భావసార క్షత్రియ సమాజ్ బంధుమిత్రులు ఆదివారము సాయంత్రము 6 గంటలకు జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేసి భావసార క్షత్రియసమాజ్ నూతన ప్రెసిడెంట్ గా ముసలే షణ్ముఖరావును అందరూ కలిసి ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో తమ భావసార క్షత్రియ సమాజ్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో భావసారసభ్యులు పాల్గొన్నారు.



నూతన కమిటీ ప్రెసిడెంట్ షణ్ముఖరావు

## చుంచు ఎర్రగుడిలో ఎమ్మెల్యే ప్రచారం



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చుంచు ఎర్రగుడి గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిష్పక్షపాతంగా పారదర్శకంగా అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన వైసీపీని మరోసారి ఆదరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.కర్నూలు ఎంపిగా బి.వై రామయ్యను పత్తికొండ ఎమ్మెల్యేగా తనను గెలిపించాల్సిం దిగా ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకట రామిరెడ్డి, జడ్పి టీసీ సభ్యురాలు కె.యి సుభాషిణి,మండల కన్వీ నర్ ఆర్.బి వెంకట రాముడు,సొసైటీ చైర్మెన్ డి.బ్రహ్మానందరెడ్డి,ఆ గ్రామ సర్పంచ్ మహాదేవ మ్మ,నాయకులు బీంరెడ్డి,యువ నాయకులు ఆర్.లక్ష్మి కాంతరెడ్డి,కె.గిడ్డయ్య,ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఖాసీం వలి

**బీ-ఫారం అందజేసిన వైఎస్. షర్మిల**


వైఎస్.షర్మిల చేతులు మీదుగా బీఫారం అందుకుంటున్న ఖాసీం వలి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరునియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగాఖాసీం వలిను అధిష్టానం ప్రకటించింది.పీసీసీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిల చేతులు మీదుగా బీఫారంను ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా ఖాసీం వలి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగాబుధవారం నామినేషన్ వేస్తానని ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీఅధిష్టానంతనపైనమ్మకంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం హర్షం వ్యక్తం చేస్తూ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గ ప్రజలు రుణం తీర్చుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అవుతుందన్నారు.

## నేడు కాంగ్రెస్ అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ భాషా నామినేషన్


బరగొడ్ల హుస్సేన్ భాష

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హుస్సేన్ భాష మంగళవారం నామినేషన్ వేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల కాంగ్రెస్ పార్లమెంటు ఇంచార్జ్ బిసి లక్ష్మీ నరసింహ యాదవ్, మాజీ పిసిసి అధ్యక్షులు తులసి రెడ్డి రానున్నారని కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## చిన్నకంబలూరులో గంగుల సారిక ఇంటింటి ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎల్ఏ గంగుల నాని సతీమణి గంగుల సారికమ్మ

**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే గంగుల నానిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే గంగుల నాని సతీమణి గంగుల సారికమ్మ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రుద్రవరం మండలం చిన్న కంబలూరుగ్రామంలో ఆమె ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే గంగుల నాని సార ధ్యంలో ఈఐదు సంవత్సరాలలో ప్రతిఇంటికిసంక్షేమం,గ్రామంలోఅభివృద్ధి జరిగిందని, మరొకసారి ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నానిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్, రుద్రవరం మండల వైసీపీ నాయకులు గంధం రాఘవరెడ్డి, త దితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుగ్గన నామినేషన్‌కు భారీ ఎత్తున తరలివెల్లిన వైకాపా శ్రేణులు

**ప్యాపిలీ నుండి 300వాహనాలు,10,000మంది జనం తరలింపు..**



**ప్యాపిలి, మేజర్ న్యూస్ :** డోన్ అసెంబ్లీ వైకాపా అభ్యర్థిగా సోమవారం నామినేషన్ వేసిన మంత్రి బుగ్గన నామినేషన్ కార్యక్రమానికి ప్యాపిలీ మండల నుండి భారీ ఎత్తున వైకాప శ్రేణులు తరలి వెళ్లారు.300 వాహనాలు, 10000మంది జనంతో నామినేషన్కు తరలి వెళ్లినట్లు పట్టణ ఆర్యవైస్య అధ్యక్షులు రాజమురళి కృష్ణ, ప్యాపిలీ ఉపసర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి తెలిపా రు.జడ్పీటీసీ బొరెడ్డి శ్రీరామి రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, జేసీస్ కన్వీనర్ బోర మల్లికార్జున రెడ్డి, ఏపీఐ ఐ సి డైరెక్టర్ బొరెడ్డి పుల్లారెడ్డి,జింకల అంజి, బూరుగల శ్యామ్ రెడ్డి, ఎంగానాంపల్లి రంగస్వామిల ఆధ్వర్యంలో వైకాప శ్రేణులు తరలివెళ్లారు.

## అమకతాడులో ఎంపిపి ప్రచారం



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** పత్తికొండ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న కంగాటి శ్రీదేవమ్మను గెలిపించాల్సిందిగా క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకట రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.మండల పరిధిలోని అమకతాడు గ్రామంలో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎంపిపి మాట్లాడుతూ, పత్తికొండ ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవమ్మను ,కర్నూలు ఎంపిగా బి.వై రామయ్యను గెలిపించా ల్సిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ సభ్యురాలు కె.యి సుభాషిణి,మండల కన్వీనర్ ఆర్.బి.వెంకట రాముడు ,సొసైటీ చైర్మెన్ బ్రహ్మానందరెడ్డి,సర్పంచ్ సర్వేశ్వరీ,గ్రామ నాయకులు బాలు,మాజీ ఎంపిటీసీ సభ్యులు మధుసూధన్ నాయుడు ఆర్.క్రిష్ణారెడ్డి ఇంకా పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవద్దు..!

**రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబు సీఎం కావాలి**

**ఎన్నికల ప్రచారం టీడీపీ అభ్యర్థి బీవీ**


మహిళలతో మాట్లాడుతున్న టీడీపీ అభ్యర్థి బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** వైకాపా మాయమాటలు నమ్మి మరోసారిమోసపోవద్దని,రాష్ట్రం బాగుండాలంటే మళ్ళీ చంద్రబాబు సీఎంకావాలని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఆశీర్వదించాలని ఉమ్మడి టీడీపీ అభ్యర్థి బీవీ. జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పట్టణంలోని స్థానిక 27వ వార్డు మిలిటరీ కాలనీలో అయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.టీడీపీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో ఒక్క ఛాన్స్ పేరుతో ఒకసారి మోసపోయిన విషయం మరవద్దన్నారు. తన తండ్రి బీవీ మోహన్‌రెడ్డి నిరుపేదలకుఇళ్లస్థలాలులేనివారికి పట్టాలను అందించారని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇల్లు లేని వారికి జీప్లస్ త్రీ గృహాలను కట్టిస్తే ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో ఒక్క లబ్ధిదారులకు కూడా ఇవ్వకుండా ఆపివేశారన్నారు. మరోపక్క పట్టణానికి తాగునీటి అవసరాల కోసం జీడీపీ ద్వారా 144 కోట్లతో మంజూరు చేయిస్తే ఇంతవరకు ఒక్క ఇంచు పనులు కూడా జరగలేదన్నారు. వైసీపీ అరాచక పాలనకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని అది మీ చేతుల్లోనే ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే 50 ఏళ్లకే రూ.4 వేలు పింఛన్‌తో పాటు ఆడబిడ్డ నిధి కింద రూ.1500, తల్లికి వందనంరూ.15వేలు,ఏడాదికి3గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఉచిత బస్సు ప్రయాణం, బీసీలకు రక్షణ చట్టం తీసుకొస్తామని, యువగళం కింద 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. టీడీపీ పథకాలతో పేదల ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుంది అన్నారు. జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**బసాపురం గ్రామంలో ప్రచారం :** ఎమ్మిగనూరు మండలం బసాపురం గ్రామంలో బీవీ. జయ నాగేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ గ్రామ టీడీపీ నాయకులు బీవీకి ఘన స్వాగతం పలికారు. తనను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## సాయిప్రసాద్ రెడ్డికి నీరా'జనం'

- మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నాలుగోసారి బరిలో
- అయినా సాయిప్రసాద్ రెడ్డికి తగ్గని ప్రజాదరణ
- ఆదోనిలో సాయి నామినేషన్‌కు పోటెత్తిన జనం


వైసీపీ శ్రేణుల కోలాహలం.

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** అతను 20 ఏళ్లుగా ఆదోనిలో ఎదురులేని రారాజుగా కొనసాగుతున్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఇన్నాళ్లు నియోజకవర్గ ప్రజలందరి మనస్సును కూడా గెలిచారు. మళ్లీ అదే ఉత్సాహం,అదే ఊపు నాలుగోసారి కూడా ఆదోని బరిలో నిలిచి సమరానికి మేం సిద్ధం అంటూ ప్రత్యర్థులకు స్వీట్ ఛాలెంజ్ విసురుతున్నారు.అతను ఎవరో కాదు ఆదోని సిట్టింగ్ ఎమ్మెల్యే, ప్రస్తుత వైసీపీ అభ్యర్థి వై.సాయిప్రసాద్‌రెడ్డి.సోమవారంరోజు ఆదోని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సాయిప్రసాద్‌రెడ్డి నామినేషన్‌కు జనం పోటెత్తారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు, అభిమానులు, వైసీపీశ్రేణులువేలాదిగాతరలిరావడంతోఆదోని పట్టణం కిక్కిరిసింది. అదే జనం, అదే అభిమానంతో సాయిప్రసాద్ రెడ్డి జేజేలు అందుకున్నారు. తమ అభిమాన ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డిపై, అలాగే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనపై ఏమాత్రం అభిమానం ఆదరణ తగ్గలేదని నిరూపించినట్లయ్యింది. సాయి నాలుగవసారి కూడా ఎమ్మెల్యేగా గెలవడం పక్కా అంటూ యువకు లు కేరింతలు కొట్టారు. సాయిప్రసాద్ రెడ్డి నామినేషన్ వేసేందుకు ఆదోనిలోని తన ఇంటి నుంచి ఉదయం 10 గంటల సమయంలో వైసీపీ యువనేత జయమనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో అశేష కార్యకర్తల జయ జయధ్వానాల మధ్య భారీ ర్యాలీతో బయలు దేరారు. దీంతో పట్టణంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భీమాస్ సర్కిల్‌మీదుగా అభిమానులు, పార్టీ శ్రేణుల సమక్షంలో సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ముహూర్తం ప్రకారం సోమవారం ఉదయం 11.30 నిమిషాలకు సాయిప్రసాద్ రెడ్డి నామినేషన్ పత్రాలను ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మకు అందజేశారు. అశేషంగా హాజరైన కార్యకర్తలు, యువకుల కోలాహలం నడుమ సాయిప్రసాద్ రెడ్డి నామినేషన్ ఘట్టాన్ని పూర్తి చేయడంతో ఆదోనిలో వైసీపీ పార్టీకి తిరుగులేదని చాటి చెప్పినట్లయ్యింది.


నామినేషన్ పత్రాలు అందజేస్తున్న సాయిప్రసాద్ రెడ్డి, పక్కన ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్

## దొంగల ముఠా లీడర్ జగన్

- రైతులను మోసం చేసిన పోచాకు జగన్ టిక్కెట్
- నంద్యాల జిల్లా టీడీపీ క్లీన్ స్వీప్
- టీడీపీ సునామిలో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయం
- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి
- అట్టహాసంగా బైరెడ్డి శబరి నామినేషన్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రాష్ట్రంలో దొంగల ముఠాకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకుడని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. రైతులను మోసం చేసినందుకే ముఖ్యమంత్రి జగన్ పోచాకు నంద్యాల ఎంపి టిక్కెట్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో నంద్యాల జిల్లాలో టీడీపీ క్లీన్ స్వీప్ చేయబోతుందని జోస్యం చెప్పారు. టీడీపీ సునామిలో వైసీపీ కొట్టుకొని పోవడం ఖాయమన్నారు. సోమవారం నంద్యాల టీడీపీ ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి నామినేషన్ అట్టహాసంగా సాగింది. నామినేషన్‌కు నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ ఎండి ఫరూక్, ఆళ్ళగడ్డ జనసేన నేతలు ఇరిగెల రాంపుల్లారెడ్డి, ఇరిగెల సూర్యనారాయణరెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు సురేష్ , బీజేపీ మేడా మురళీధర్, షబానాలు హాజరయ్యారు. కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ సమర్పించిన అనంతరం నూనెపల్లె జంక్షన్‌లో జరిగిన ప్రచార సభలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రకృతి వనరులు దోపిడికి గురయ్యాయన్నారు. ఎంపి పోచా రైతులకు నాసిరకం విత్తనాలను అంటకట్టి రూ. కోట్లు సంపాదించార న్నారు. రాష్ట్రానికి చంద్రబాబు సేవలు ఎంతో అవసరమన్నారు. ముఖ్యమంత్రి వ్యవస్థలను చిన్నాభిన్నం చేశారన్నారు. జిల్లాలో కరవుకు ఎంపి, ఎమ్మెల్యే కారణమన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వలేమని నోటిసులు ఇచ్చిన ఘనత వైసీపీ ప్రజా ప్రతినిధులకే దక్కుతుందన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో త్రాగునీటి కష్టాలకు కారకులు వీరేనన్నారు. అలగనూరు రిజర్వాయర్ కృంగిపోయి ఐదేళ్ళు అయిందన్నారు. దానకర్ణుడు బుడ్డా వెంగల్‌రెడ్డి, దేశ తొలి పోరాట వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పుట్టిన ప్రాంతానికి చెందిన ఎంపి పోచా ఘన చరిత్ర కలిగిన నంద్యాలకు చెడ్డ పేరు తెచ్చారన్నారు. బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రజల వాణిని పార్లమెంట్‌లో వినిపించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. జిల్లాలో కుటుంబాల పాలన సాగుతుందన్నారు. ఓట్లను డబ్బుతో కొనేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.రాష్ట్రంలోదోపిడి పాలన సాగుతుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్ మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని వేడుకున్న ముఖ్యమంత్రి అధికారం చేపట్టాక అసలు స్వరూపాన్ని ప్రదర్శించారన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబును చేసుకుంటే రాష్ట్ర ప్రజల కష్టాలు తొలగిపోతాయన్నారు. ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో తెలుగుదేశం విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగెల విశ్వనాథ్‌రెడ్డి, ఇరిగెల ప్రతాప్‌రెడ్డి, జున్ను ప్రసాద్‌రెడ్డి, చెరుకుచర్ల రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.



## తమ ప్రభుత్వం వచ్చాక
# కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం: టీజీ భరత్

**– టీడీపీలో చేరిన వైఎస్సార్‌టీయూసీ మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** తమ ప్రభుత్వం వచ్చాక కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని టీజీ భరత్ కార్యాలయంలో వైఎస్సార్‌టీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వై.వి.రమణతోపాటు మున్సిపాలిటీ రెగ్యులర్ యూనియన్, మున్సిపాలిటీ ఆప్కాస్ యూనియన్, జనరల్ హాస్పిటల్ ఆప్కాస్ వర్కర్లు, రైల్వే ఆప్కాస్ వర్కర్ల నాయకులు, సిబ్బంది తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టీజీ భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలు నష్టపోయాయన్నారు. తెలుగుదేశం పార్టీతోనే న్యాయం జరుగుతుందని తెలుసుకొని పార్టీలో చేరిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం రాగానే కార్మికుల సమస్యలు ఒక్కొక్కటికి పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. రోజురోజుకు తెలుగుదేశం పార్టీ మరింత బలపడుతోందన్నారు. ప్రజలందరూ ఈ ఐదేళ్ల పాలన చూసి విసిగిపోయారన్నారు. ఎంవి.నారాయణ, స్వాములు, పి.వెంకటరమణ, ఎస్.ప్రభాకర్‌రెడ్డి, రత్నం, సి.రాజు, నాగరాజు, చంద్ర, సి.రమేష్, లక్ష్మయ్య పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వైవి.రమణ మాట్లాడుతూ కర్నూలు ప్రజలకు సంక్షేమంతోపాటు అభివృద్ధి అందించాలన్న లక్ష్యంతో రాజకీయాల్లోకి వస్తున్న టీజీ భరత్‌కు మద్దతు తెలుపుతున్నామన్నారు. నిస్వార్థంగా సేవ చేసే టీజీ భరత్‌ను తామంతా కష్టపడి గెలిపించుకుంటామన్నారు.


టీడీపీలో చేరుతున్న వై.వి.రమణ

## జిల్లా ఓపెన్ చెస్ విజేత లక్షిత్


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా చెస్ అసోసియేషన్ అనుమతితో ఎన్ఎస్ఎన్ అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వహించిన జిల్లా స్థాయి ఓపెన్ చెస్ పోటీల్లో విజేతగా డోన్ పట్టణానికి చెందిన లక్షిత్ విజేతగా నిలిచాడు. ఈ పోటీలలో విజేతలకు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కె.జె.రెడ్డి బహుమతులు అందజేశారు. మొదటి విజేతకు రూ.2వేలు, ద్వితీయ విజేత శ్రీవిరాట్‌కు రూ.వెయ్యి ట్రోఫీ మరియు ప్రశంసపత్రాన్ని అందజేశారు. తృతీయ స్థానంలో హర్షిత్ నిలిచాడు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి కేజీ రెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమని, అందులోనూ చెస్ ఆడటం వలన చురుకుదనం లభిస్తుందన్నారు. చెస్ మైండ్ గేమ్ అని, ఎత్తుకు పై ఎత్తు ఆడుతూ ఇందులో విజేతగా నిలవడం అనేది చాలా ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. ఇకపై ముందు కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జస్మిత్ శేఖాన్, జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి సుంకరావు, పోటీల నిర్వహకుడు శ్రీనివాస్ కామిశెట్టి, ఆర్బిటర్స్ పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో కేశవరెడ్డి ప్రభంజనం


సింగం సాయిస్వతేజ్(597)


ఎస్.జయాన్(595)


ఎస్.ప్రశాంత్(596)


కె.భావన(596)

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** సోమవారం విడుదలైన పది ఫలితాల్లో కేశవరెడ్డి పాఠశాలల ఐఐటీ, మెడిసిన్ ఫౌండేషన్ విద్యార్థులు మరోసారి విజయభేరి మోగించారు. ఎస్.సాయిస్వతేజ్(597), ఎస్.ప్రశాంత్(596), కె.భావన(596), ఎస్.జయాన్(595), రజియా(596), సుల్తానా(596), ఎస్.రోషిణి(593), జీవనశ్రీ(593), పి.సుగంధినిరెడ్డి(593) ఎం.భార్గవి(592), బి.శ్రీలాస్య (590) మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.కేశవ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఐఐటీ, మెడిసిన్ ఫౌండేషన్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించి విద్యా వ్యవస్థలతో నూతన మార్పుకు తమ పాఠశాలలే నాంది పలుకుతూ ఇప్పటికీ దానిని తామే నిలబెట్టుకుంటున్నామన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

## నాల్గవ రోజు ఆరు నామినేషన్లు దాఖలు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం 4వరోజు ఆరు నామినేషన్లు దాఖలైనట్లు 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి భార్గవతేజ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా మైమున్నీసాబేగం, చిన్న పీరన్‌సాహెబ్ బువ్వాజి, నజీర్‌అహమ్మద్, బి.కె.నాగేంద్రలు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. సూపర్‌రేంజర్స్ పార్టీ తరపున సంధ్య పోగు రాఘవేంద్ర ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. జాతీయ సమసమాజం పార్టీ తరపున ఏ.పి.రామయ్యయాదవ్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు.


నామినేషన్లు దాఖలు చేస్తున్న దృశ్యం

## ఉత్తమ ఫలితాలు సాధించిన కేవీఆర్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పదో తరగతి ఫలితాల్లో కర్నూలు నగరలలోని కేవీఆర్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ సాధు శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం పాఠశాల ఆవరణలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను శ్రీనివాసరెడ్డి, పాఠశాల ఇన్‌చార్జి సఫియా అభినందించారు. విద్యార్థులు సాధించిన విజయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. ఫసిహతస్సీన్ 586, అదిమా 585, సానియా 584, అఫియాఇఫత్ 558, రుమనతరుణం 557, జగత్ విక్యత్‌సాయి 517, అబ్దుల్‌షాహిద్ 507 మార్కులు సాధించారు. 27మంది విద్యార్థులు ప్రథమ స్థానంలో, 5మంది విద్యార్థులు ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## నారాయణ విద్యార్థుల ప్రభంజనం


విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** పదోతరగతి పరీక్ష ఫలితాల్లో నారాయణ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ఏజీఎం రమేష్‌కుమార్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఏజీఎం ఆధ్వర్యంలో స్థానిక వెంకటరమణ కానీలోని నారాయణ పాఠశాల ఆవరణలో సోమవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కో–ఆర్డినేటర భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కష్టాన్ని ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. అందుకు పది ఫలితాలే నిదర్శనమన్నారు. జిల్లావ్యాప్తంగా సి.కేదారేశ్వర(595), సి.అజయ్‌కుమార్(594), టి.హరిత(594), శ్లోక(594), ఎం.ఇందిరాప్రియదర్శిని(594), ఎం.వైభవి(594), కెవి.లోహిక(594) మార్కులు సాధించారు. అంతేకాకుండా 593మార్కులు ఇద్దరికి, 590మార్కులుపైన 26మంది, 550మార్కులుపైన 259మంది, 500మార్కులుపైన 441 విద్యార్థధులు రాణించడం గర్వకారణమన్నారు. ముందుగా విద్యార్థుల తల్లిదండ్రులను కో–ఆర్డినేటర్ పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అన్వర్‌బాష, కో–ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, శ్రీలక్ష్మి, శ్రీహరి, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన మాంటిస్సోరి విద్యార్థులు


కెఎన్ఎస్.వర్షిణి


డి.ఫాతిమా


కె.రుతిక

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** పది ఫలితాల్లో నగరంలోని విద్యానగర్ మాంటిస్సోరి విద్యార్థులు సత్తా చాటారు. కెఎన్ఎస్. వర్షిణి(595), డి.ఫాతిమా(594), కె.రుతిక(593) మార్కులు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల హెచ్ఎంలు స్వర్ణలత, రమాజ్యోతి, మీనాక్షివిల్సన్ విద్యార్థినిలను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువుతో సమానంగా అన్ని రంగాల్లో తమ విద్యార్థులు రాణిస్తున్నారన్నారు.

## కల్లూరు మండలంలో 54శాతం ఉత్తీర్ణత


నవ్యశ్రీ(584)


అక్షయ(584)

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండలంలో 54శాతం ఉత్తీర్ణత నమోదైంది. మండలంలో మొత్తం 1,339మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాయగా 717మంది ఉత్తీర్ణత సాధించారు. 622మంది ఫెయిల్ అయినట్లు మండల విద్యాధికారి ఎం.శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని దిన్నెదేవరపాడు ఏపీఎస్‌డబ్ల్యుఆర్ఎస్ విద్యార్థినిలు నవ్యశ్రీ 584మార్కులు, అక్షయ 584 సాధించగా, పెద్దపాడు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని మీనాక్షిభాయ్ 575 మార్కులు సాధించారు.

# నామినేషన్ దాఖలు చేసిన గౌస్‌దేశాయ్

**కల్లూరు, మేజర్‌న్యూస్:** పాణ్యం అసెంబ్లీ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ఎమ్మెల్యే అభ్యర్థిగా గౌస్ దేశాయ్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. కల్లూరు ఇందిరమ్మ కట్ట వద్ద నుంచి సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్, ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఓబులు, ధనలక్ష్మి, సీపీఐ నాయకులు జగన్నాథంతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ముందుగా అంబేద్కర్‌విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి చెన్నమ్మ సర్కిల్, కృష్ణానగర్ హైవే బ్రిడ్జి, బిర్లాగేట్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య సర్కిల్, వినాయక ఘాట్ మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో చిన్నారులు మొదలుకొని వయోవృద్ధులు వరకు ఎర్రజెండాలు పట్టుకొని ముందుకు నడించారు. అనంతరం కలెక్టరేట్‌లోని పాణ్యం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జేసీ నారపురెడ్డి మౌర్యకు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మినరసింహయాదవ్, సీపీఐ, సీపీఎం నాయకులు నిర్మల, రమేష్‌కుమార్, ఆయా ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా స్వతంత్ర అభ్యర్థిగా జలదుర్గం సీతమ్మ నామినేషన్ దాఖలు చేశారు.



# మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయండి


పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో జరుగుతున్న మరమ్మతు పనులను త్వరిగతిన చేయాలని జిల్లా కలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం సునయన ఆడిటోరియంలో జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సౌండ్ సిస్టమ్‌ను పరిశీలిస్తూ వేదికమీద ఉండి మాట్లాడితే కింద ఉన్న వారికి ఎటువంటి రీ సౌండ్ లేకుండా స్పష్టంగా వినిపిస్తుందా లేదా సౌండ్ సిస్టమ్‌ను పరిశీలించారు. వేదిక మీద కూడా బౌండరీ మైక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎయిర్ కండిషనింగ్ కూడా వీలైనంత త్వరగా కూడా ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఆర్‌వో మధుసూదన్‌రావు, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ నాగరాజు, ఈఈ సురేష్, డీఈ రవిచంద్ర పాల్గొన్నారు.

### పదో తరగతి ఫలితాల్లో

# న్యూ విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రభంజనం

### మండలం టాపర్ గా చరణ్ శశాంక్ (589/600)




**కోడుమూరు మేజర్న్యూస్:** 2024 పదోతరగతి ఫలితాల్లో మండలం టాపర్ గా పట్టణానికి చెందిన న్యూ విశ్వవాణి స్కూల్ కు చెందిన పెనుమాడ చరణ్ శశాంక్ మండల టాపర్ గా నిలిచాడు. 600 మార్కులు గాను 589 మార్కులు తో ప్రథమ స్థానంగా సాదించాడు. ఈ సందర్భంగా స్కూల్ మేనేజ్మెంట్ ఖలీల్, గిడ్డయ్య, శ్రీనివాసులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మొత్తం స్కూల్ నుంచి 18మంది గానూ 15 మంది పాసయ్యారని తెలిపారు. ఇందులో 13 మంది ఫస్ట్ క్లాస్ లో పాసవ్వగా ఇద్దరు మాత్రం సెకండ్ డివిజన్ లో పాసరయ్యారని అన్నారు. ఈ సందర్భంగా 589 మార్కులతో మొదటి స్థానంలో ఉన్న శశాంక్ కు పాఠశాల ఉపాధ్యాయబృందం కేక్ కట్ చేసి అభినందించారు. శశాంక్ తరవాత స్థానంలో 556 మార్కులతో రాజశేఖర్, 549 మార్కులతో ఇర్షాద్, 546 మార్కులతో సాక్రె శ్రీజ ఉన్నారు. వీరందరికీ స్కూల్ మేనేజ్మెంట్ వారు మరియు ఉపాధ్యాయులు కల్పన, రాబియా, రెహానా, జ్యోతి, నగ్రీన్, భాగ్యలక్ష్మి , తదితరులు అభినందించారు.

# టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు


టీడీపీలో చేరుతున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాంపల్లి, హుసేనాపురం, అమీనాబాద్ గ్రామాలకు చెందిన పలువురు వైసీపీ నాయకులు సోమవారం పత్తికొండ అసెంబ్లీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యామ్‌కుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. రాంపల్లి గ్రామానికి చెందిన సతీష్, అమీనాబాద్‌కు చెందిన సోమశేఖర్, హుసేనపురం గ్రామానికి చెందిన ఇల్లికాశీంతోపాటు మరోకొంతమంది టీడీపీలో చేరినట్లు టీడీపీ మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు తెలిపారు.

# కాటసాని నామినేషన్‌కు బయలుదేరిన మండల నాయకులు





**ఓర్వకల్లు మెజర్ న్యూస్ :** పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థిగా కాటసాని రాంభూపాల్ రెడ్డి సోమవారం నామినేషన్ వేశారు. కాటసాని రాంభూపాల్ రెడ్డి మద్దతుగా మండల కేంద్రం నుండి కర్నూలు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి జడ్పిటిసి రంగనాథ్ గౌడ్ , సర్పంచ్ నాగేశ్వరమ్మ, వైసిపి నాయకులు కార్యకర్తలు, నన్నూరు గ్రామం నుండి మండల అధ్యక్షుడు శ్రీ రెడ్డి చెన్నారెడ్డి ఎంపీపీ తిప్పన్న, సర్పంచ్ బ్రహ్మయ్య, ఎంపీటీసీ లు వైసిపి నాయకులు కార్యకర్తలు,లొద్దిపల్లె గ్రామం నుండి వైసిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి నాగేందర్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి గజ్జల వెంకటేశ్వర్లు వెంకట రాముడు హనుమన్న మద్దయ్య మద్దిలేటి వైస్ సర్పంచ్ కిరణ్ పలువురు వైసిపి నాయకులు కార్యకర్తల, హుస్సేనాపురం పురం గ్రామం నుండి వైసీపీ నాయకులు సింగల్ విండో చైర్మన్ నాగ తిరుపాల్ సచివాలయాల జెసిఎస్ కన్వీనర్ లోటరీ భాష జీకే వెంకన్న గోపారమణారెడ్డి పలు వురు వైసిపి నాయకులు, శకునాల గ్రామం నుండి ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్ రెడ్డి వైసిపి నాయకులు బీరం శివరాం పుల్లారెడ్డి శివారెడ్డి జంగం మనో హరయ్య పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు, పూడి చర్ల గ్రామం నుండి వైసిపి నాయకులు మహేశ్వర్ రెడ్డి సోమన్న, ఎన్ కొంతలపాడు గ్రామం నుండి సర్పంచ్ మధు కేసన్న వైసీపీ నాయకులు మద్దయ్య గుట్టపాడు వైసిపి నాయకులు లక్ష్మీ కాంతరెడ్డి మీది వేముల ఉయ్యాలవాడ ఉప్పలపాడు కాల్వ సోమయాజుల పల్లె కన్నమడకల బ్రాహ్మణ పల్లె తిప్పాయపల్లె కాల్వ గ్రామాల నుండి సర్పంచు లు ఎంపీటీసీలు వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లి మద్దతు తెలిపారు.

### ‘పది’లమైన ఆదర్శ పాఠశాల

# విద్యార్థుల ఫలితాలు

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** పదవ తరగతి ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఆదర్శంగా నిలిచి బేతంచర్ల మండలాన్ని అత్యున్నత స్థాయిలో మంచి ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ మరియదాసు అన్నారు. పాఠశాలలో మొత్తం 92 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 83 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అందులో చల్లా భవ్య శ్రీ 580/600 మార్కులు సాధించి మండల%శీ%లోని ప్రభుత్వ పాఠశాలలో మండల టాపర్ గా నిలిచింది. రెండవ స్థానంలో పుట్టా వెంకట శ్రీకాంత్ 579/600 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో, మూడవ స్థానంలో పసుపుల మనోజ్ కుమార్ 569/600 మార్కులు తృతీయ స్థానంలో నిలిచారు. అన్ని సబ్జెక్టులో అత్యున్నత ప్రతిభ కనబరిచి ఆదర్శ పాఠశాలలో చదివి ఆదర్శంగా నిలిచి పాఠశాల మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చినట్లు ప్రిన్సిపల్ మరియదాసు తెలిపారు. గడిచిన సంవత్సర ఫలితాల కంటే ఇవి చాలా మెరుగైనవని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి రాత్రిపూట స్టడీ హవర్లు పెట్టి చదివించడం వల్ల మంచి ఫలితాలను సాధించామని పేరెంట్ కమిటి వారి సహకారం,ఉపాధ్యాయుల కృషి వల్ల ఉత్తమ ఫలితాలు వచ్చినట్లు తెలిపారు. మండల టాపర్ గా నిలిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి స్వీట్లు పంచిపెట్టారు. మన విద్యార్థులుసమున్నత శిఖరాలపై మంచి విజయాలు సాధించి తల్లిదండ్రుల పేర్లను గురువుల పేర్లను నిలబెట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు.


విద్యార్థి, విద్యార్థినిలను అభినందిస్తున్న దృశ్యం

# పది ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కర్నూలు జిల్లాలోని శ్రీచైతన్య విద్యాసంస్థలు ప్రభంజనాన్ని సృష్టించాయని ఆ విద్యా సంస్థల ఏజీఎం సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. మొత్తం 600లమార్కులకు గాను కర్నూలు జిల్లాలో అత్యధికంగా 596/3, 595/2, 594/9, 593/5, 592/2, 591/4, 590/9 మంది సాధించారని తెలిపారు. 590కుపైగాన మార్కులు 34మంది సాధించారని, 580పైన 92మంది, 570పైన 173మంది, 550పైన మార్కులు 342మంది సాధించారని తెలిపారు. ఇంతటి అద్భుతైన ఫలితాలను సాధించడానికి కారణం ఉత్తమ శిక్షణతోపాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళిక రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడా సులువుగా అర్థమయ్యేటట్లు పాఠాలు బోధించడమేనన్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# పది ఫలితాల్లో 67. 6 శాతం ఉత్తీర్ణత

- **మండల టాపర్లుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు**
- **గత సంవత్సరం కంటే పెరిగిన ఉత్తీర్ణత శాతం**
- **100% ఉత్తీర్ణత సాధించిన ఏపీ ఆర్ ఎస్ కాల్వ గురుకుల పాఠశాల**
- **అత్యల్పంగా లొద్ది పల్లెలో 33.87 శాతం ఉత్తీర్ణత**







**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పది ఫలితాల్లో ఓర్వకల్లు మండలం లో 16 పాఠశాలలో 940 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 635 మంది పాసయ్యారని 305 విద్యార్థులు మంది ఫెయిల్ అయి 67.6% ఉత్తీర్ణత సాధించిందని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం పెరిగిందని ఎంఈఓ ఓంకార్ యాదవ్ తెలిపారు. మండల పరిధిలోని ఏపీ ఆర్ ఎస్ కాల్వ లోని గురుకుల పాఠశాలలో 85 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 85 మంది పాసై 100% ఉత్తీర్ణత సాధించారని, కే సూర్య తేజరెడ్డి 588,వెంకట నవదీప్ రెడ్డి 584, ఎస్ ప్రకాష్ 583 మార్కులు సాధించి మండల టాపర్లుగానిలిచారు. విద్యార్థులను ఎంఈఓ ప్రిన్సిపల్ అభినందించారు. ఏపీ మోడల్ స్కూల్లో 94 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 77 మంది పాసై 82% ఉత్తీర్ణత సాధించారని ఎన్,రిషితా రెడ్డి 572,వై సూర్య తేజస్వి 565, ఎస్ కార్తీక్ రెడ్డి 557 మార్కులు సాధించి పాఠశాల టాపర్లుగా నిలిచారని విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ అభినందించారు. కస్తూరిబా పాఠశాలలో 40 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 33 మంది విద్యార్థులు పాసై 82.5%ఉత్తీర్ణత సాధించారని ఎం శ్రీవల్లి 572 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచిందని , విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ అభినందించారు. నన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 128 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ 78 మంది విద్యార్థులు పాసై 61% ఉత్తీర్ణత సాధించారని 538 మార్కులతో జోయా తబస్సుమ్ పాఠశాల టాపర్ గా నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ కన్నమడకలలో 23 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 17 మంది విద్యార్థులు పాసై 74 శాతం ఉత్తీర్ణత సాధించారని దీక్షిత తేజ 497 మార్కులతో పాఠశాల టాపర్గా నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ ఓర్వకల్లు లో 121 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 71 మంది విద్యార్థులు పాసై 58.7 శాతం ఉత్తీర్ణత సాధించారని జస్వంత్ రెడ్డి 548 మార్కులతో పాఠశాల టాపర్గా నిలిచాడని విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు అభినందించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ పూడి చర్లలో 25 మంది విద్యార్థులు పరీక్షలు



రాయగా 13 మంది విద్యార్థులు పాసై 52% ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపింది. జిల్లా పరిషత్ హై స్కూల్ ఉయ్యాలవాడలో 67 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 44 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జిల్లా పరిషత్ హై స్కూల్ మీది వేముల లో 74 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 45 మంది పాసై 60.8 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. శకునాలలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 39 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 20 మంది విద్యార్థులు పాసై 51.28 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. హుస్సేనాపురం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 44 మంది విద్యా ర్థులు పరీక్షలు రాయగా 18 మంది విద్యార్థులు పాసై 40.91 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. లొద్దిపల్లెలోని గవర్నమెంట్ హైస్కూల్లో 62 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 21 మంది పాసై 33.87 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఓర్వకల్లు లోని ఎయిడెడ్ బాల భారతి పాఠశాలలో 33 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 31 మంది విద్యార్థులు పాసై 93.94 శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల టాపర్ గా షేక్ సన సమ్రిన్ 558 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. కాల్వబుగ్గలోని కాకతీయ ఎయిడెడ్ పాఠశాలలో 23 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 22 మంది పాసై 95.6 శాతం ఉత్తీర్ణత సాధించామని ప్రిన్సిపాల్ తెలిపారు. కాల్వబుగ్గలోని శ్రీ బుగ్గ రామేశ్వర ఎయిడెడ్ పాఠశాల లో 42 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 37 మంది పాసై 88.09 శాతం ఉత్తీర్ణత సాధించామని తెలిపారు.







సూర్య



### గొంతులు కోసిన వారితో చెట్టాపట్టాలా...

# కోట్లపై మంత్రి బుగ్గన మండిపాటు

- మీరిద్దరూ ఒకటయ్యేదే అభివృద్ధా..
- నీతి నిజాయితీల గురించి మీరే మాట్లాడాలి మరి...
- కోట్ల,కేఈ లతో కప్పం కట్టే రోజులే ..
- దొంగ సారా, అక్రమ మైనింగ్ హామీల వరకు దిగజారి పోయారు ..
- కోట్ల కెఈ లపై మంత్రి బుగ్గన ఫైర్
- ప్రజల నమ్మకంతోనే అభివృద్ధి చేయగలిగాం..
- డోన్ అభివృద్ధికి గాంధీ విగ్రహమే సాక్ష్యం...
- ఆదరించండి మరింత అభివృద్ధి చేస్తా..
- సైనికుల వలె పని చేయాలి
- రాబోయే రోజుల్లో రాజులను చేస్తా..
- కార్యకర్తలకు బుగ్గన భరోసా..

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** నమ్ముకున్న నాయకులను, కార్యకర్తలను గొంతులు కోసిన వారితో చెట్టాపట్టాలేసుకొని తిరగడం టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి కే చెల్లిందని ఆర్థిక మంత్రి బుగ్గన మండిపడ్డారు. సోమవారం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి తో కలిసి వెళ్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం గాంధీ సర్కిల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కోట్ల, కెఈ లపై బుగ్గన తీవ్ర విమర్శలతో విరుచుకుపడ్డాడు. ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి జరుగుతుంటే ప్రతిపక్షాలకు కనపడటం లేదని, కోట్ల కేఈలు కలవడమే అభివృద్ధా అని ప్రశ్నించారు. కోట్ల కేఈ లు ముందే ఒకటై ఉంటే వందల మంది ఆడపడుచుల పుస్తెలు తెగేవి కాదు కదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు .అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించే కోట్లను కారులో తిప్పి చూపిస్తా రమ్మంటే రావట్లేదని ఎద్దేవా చేశారు. సొంతూరు లద్దగిరికి రోడ్డు వేసుకోలేని కోట్ల డోన్ ని అభివృద్ధి చేస్తాం అనడం అమ్మకు అన్నం పెట్టలేని వాడు పిన్నమ్మకు బంగారు గాజులు చేపిస్తా అన్నట్టు ఉందని అన్నారు. నియోజకవర్గంలో జరిగిన సాగునీరు, తాగునీరు ప్రాజెక్టులు, విద్యాలయాలు, రోడ్లు, భవనాలు ,ఇవేవీ అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో కొత్తగా నిర్మించిన గుడిలో, బడిలో, బిల్డింగు ల్లో, రోడ్లలో మంత్రి బుగ్గన ఉన్నారని జవాబిచ్చారు. కోట్ల కే ఈలను చూస్తే డోన్ ప్రజలకు కప్పం కట్టే రోజులే గుర్తుకు వస్తాయని , వారి పాలనలో భూకబ్జాలు, ఫ్లై ఓవర్ కింద వేసుకున్న బంకులకు



,మరుగుదొడ్ల బిల్లులలో కప్పం వసూలు చేశారని చివరకు మార్కెట్లోని ఖాళీ సంచులను సైతం వదల్లేదని ఆరోపించారు. కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టుకు మూడు నాలుగు దశాబ్దాలుగా కోట్ల నీళ్లు ఇవ్వలేకపోతే తమ హయాంలో మూడు టీఎంసీల నీళ్లు ఇచ్చి కోట్ల సొంత మండలం కోడు మూరుకు కూడా నిలిచ్చామని స్పష్టం చేశారు. దొంగసారా, దొంగ మైనింగ్ చేసుకునేందుకు సహకరిస్తాం ఓట్లు వేయండి అని కోరే స్థాయికి కోట్ల దిగజారిపోయారని, వీరిని చూస్తే పెద్దాయన కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఆత్మ క్షోభిస్తుందని అన్నారు. మూడుసార్లు చంద్రబాబు ప్రకటించిన అభ్యర్థికే గ్యారెంటీ లేదు ప్రజలకు గ్యారెంటీ ఇస్తావు బాబు అని ఎద్దే చేశారు .విశ్వసనీయతలో చంద్రబాబుకు జగన్ కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని డోన్ టికెట్ ఇస్తే వైసీపీలో చేరుతామని కోరిన కేఈ కుటుంబానికి డోన్ టికెట్ ఇచ్చేది లేనేలేదు వస్తే రమ్మను, లేకపోతే పొమ్మను అన్న జగన్ అసలైన నాయకుడని కొనియాడారు. నియోజకవర్గ ప్రజల తనపై ఉంచిన నమ్మకంతోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలిగామని ఈసారి కూడా ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తామని



హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో తనతోపాటు ఎంపీ అభ్యర్థికి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు మంత్రి బుగ్గన విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్తులైన కార్యకర్తల త్యాగం వెలకట్టలేనిదని, రాబోయే రోజుల్లో కార్యకర్తలను రాజులను చేస్తానని భరోసా ఇచ్చారు .ప్రతి కార్యకర్త సైనికుల వల్లే పనిచేసి వైసీపీ జెండా ఎగిరేలా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డోను ప్యాపిలి బేతంచర్ల మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

---

### ఓటును ప్రతి ఒక్కరూ

# వినియోగించుకోవాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ తెలిపారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని 3వవార్డులో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ఎంతో ప్రాధాన్యతమైందన్నారు. ఓటుతోనే మన భవిష్యత్తు మారుతుందన్నారు. ఈ ర్యాలీ ఛత్రిభాగ్, గనిగల్లీ, చిన్నమార్కెట్, సాగుమండి మీదుగా పూలబజార్ వరకు సాగించారు. ఈ కార్యక్రమంలో సోషల్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ పెంచలయ్య, ఎలక్షన్ డీటీ ధనుంజయ, బీఎల్ఓలు, సీవో, ఆర్‌పీలు పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



రవీంద్ర పాఠశాల విద్యార్థులు

### పది ఫలితాల్లో

# రవీంద్ర విజయకేతనం

**కల్లూర్సు, మేజర్‌న్యూస్:** నగరంలోని అబ్బాస్‌నగర్‌ని రవీంద్ర పాఠశాలలు పది ఫలితాల్లో అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్నాయి. పాఠశాల విద్యార్థులు యోగేంద్రనాథ్‌రెడ్డి(594), శివరామక్రిష్ణ (593), సాయిసుశ్రితవైష్ణవి(592), సాయిశ్రీరెడ్డి (591) మార్కులు సాధించారు. 575కుపైగా 29మంది, 550కుపైగా 55మంది, 500లకుపైగా 91మంది విద్యార్థులు సాధించినట్లు విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య, చైర్మన్ జివిఎం.మోహన్‌కుమార్ తెలిపారు. సోమవారం మంచి మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల ఆవరణలో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్వైజర్ డాక్టర్‌మమతామోహన్, వైస్ చైర్మన్ వంశీధర్ పాల్గొన్నారు.

### ఒక్క అవకాశం ఇస్తే

# ఐదేళ్లు సేవ చేస్తా: టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిసేత ఐదేళ్లపాటు నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భతర్ అన్నారు. నగరంలోని 25వవార్డులో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర చేపట్టారు. దేవనగర్, గాయత్రి ఎస్టేట్, బిర్లాగడ్డ



లో ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రస్తుతం వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను తానే గెలవగానే ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానన్నారు. తనను గెలిపించిన తర్వాత తనకున్న నెట్‌వర్క్‌తో కర్నూలుకు పరిశ్రమలు తీసుకవస్తానన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని తెలిపారు. ఇప్పుడున్న పాలకులు డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నా, చెత్తచెదారం రోడ్లపై ఉన్నా పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. తద్వారా ఎంతోమంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు, ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత తాను తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు నాగరాజుయాదవ్, జనసేన ఇన్‌చార్జి అర్షద్, వార్డు ఇన్ చార్జి రాజశేఖర్‌యాదవ్, నాగయ్య, మధు, మహేష్, బాలు, కల్లు శ్రీను, సుధాకర్‌రెడ్డి, సత్యరాజ్, రమణయ్యశెట్టి, మధు, మహబూబ్‌బాష, మద్దిలేటి, కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్జా రామక్రిష్ణ, జనసేన పవన్ పాల్గొన్నారు.

---

### వైకాపా పాలనలో అరాచకం..

# అవినీతి జరిగింది

- నేను గెలిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా
- టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్:** ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో అరాచకము – అవినీతిని ప్రజలు చూసారని ఈసారి ఎన్నికల్లో తనను గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం ఆమె నామినేషన్ కార్యక్రమం సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండు సమీపంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ఐదు వేల మందికి నిరుద్యోగ యువతకు ప్రతి సంవత్సరం ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. సిరివెళ్ల, ఆళ్లగడ్డలలో ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని, పట్టణంలో గేట్లు వసూలు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో కార్యకర్తలను వేధించారని అలాగే మమ్మల్ని ఇబ్బంది పెట్టారని ఎవరిని వదిలిపెట్టమన్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా కూడా ప్రభుత్వంతో పోరాడి రైతులకు సాగునీరు అందించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. తాము మంత్రిగా ఉన్న సమయంలో



మాట్లాడుతున్న భూమా అఖిలప్రియ

180 కోట్లతో అమృత్ పథకం కింద తాము మంత్రిగా ఉన్న సమయంలో పట్టణంలో శాశ్వత త్రాగునీటి కోసం నిధులు మంజూరు చేయించామని, వైకాపా ప్రభుత్వంలో ఆ పనులు ఆగిపోయాయని విమర్శించారు. తమ హయాంలో రేషన్ కార్డులు, పింఛన్లను వారికి భోజనం పెట్టి అందించామని గుర్తు చేశారు. తమ తాత ఎస్వి సుబ్బారెడ్డి ఆశీస్సులు ఉన్నాయని తనకు అండగా సిపి కుటుంబం ఎస్వీ కుటుంబం నిలిచాయన్నారు. ఈ ఐదు సంవత్సరాలలో తాము ఏమైనా పొరపాటు చేసి ఉంటే మన్నించాలన్నారు. పార్టీలో ఉన్న కొన్ని గుంట నక్కలు , బయట ఉన్న గు%శీ%ట నక్కలు కలిసి ఇబ్బందులు పెట్టారని రాబోయే రోజుల్లో వారు మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలు నియోజకవర్గాన్ని తాను అభివృద్ధి చేశాకనే ఓటు అడుగుదామన్నారు. నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన టిడిపి-జనసేన- బిజెపి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఇసుక తిని ప్యాలెస్లు కట్టారని ఆరోపించారు. చెయ్యి చాపే వారు కావాలనా.. చేత్తో పెట్టేవారు కావాల్నా అది మీరే ఆలోచించుకోవాలన్నారు. గుంట నక్కలకు రాబోయే రోజుల్లో సమాధానాలు ఇస్తామన్నారు ఆళ్లగడ్డ శివంగిల అక్క అఖిల ప్రియ గుంటనక్కలతో పోరాడిందన్నారు. రాబోయే ఎన్నికల్లో అక్క అఖిలప్రియను ప్రజలు ఆశీర్వదించాలన్నారు. తాలూకా జనసేన ఇన్చార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలు ఒక మహా యజ్ఞంలాగ జరుగుతున్నాయన్నారు. నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమూహాన్ని చూస్తుంటే విజయోత్సవ సభ లా కనబడుతుందన్నారు. మూడు పార్టీలు కలిసి అఖిలప్రియను గెలిపించుకుందాం అన్నారు. బ్రోకర్లను అడ్డుపెట్టుకొని గంగుల కుటుంబం దోచుకుందన్నారు. అటు రాష్ట్రంలో వైయస్ జగన్ ను ఇటు ఆళ్లగడ్డలో గంగుల కుటుంబాన్ని ఓడించాలన్నారు. తాలూకా టిడిపి యువ నాయకులు భార్గవ్ రామ్ మాట్లాడుతూ 2019లో వైఎస్ జగన్ ను చూసి ప్రజలు ఓటు వేసి గెలిపించారని తాము పరాజయాన్ని చవి చూసామన్నారు. ఈసారి ఎన్నికల్లో భూమా అఖిలప్రియ ను మంచి మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ జన సందోహాన్ని చూస్తుంటే విజయోత్సవ కార్యక్రమంలాగా కనబడుతుందన్నారు .

కోట్ల సుజాతమ్మ సమక్షంలో

## వైసిపి నుండి టిడిపిలోకి భారీ చేరికలు



**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని సిమెంట్ నగర్, బుగ్గన పల్లె, ముసలాయి చెరువు, రుద్రవరం, గుటుపల్లె గ్రామాలకు చెందిన సుమారు 200 వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ సమక్షంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుగ్గన పరిపాలన కాలంలో పేదలకు ఒరిగిందేమీ లేదని , అభివృద్ధి అనేది శూన్యమని అన్నారు. బుగ్గన అభివృద్ధి వల్ల ప్రజల జీవితాల్లో ఎటువంటి మార్పు లేదని బుగ్గన గారి ఆస్తులు మాత్రం 100 రెట్లు పెరిగిందని అని అన్నారు .పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు డమాల శ్రీనివాసరావు, మేకల ఐజయ్య, జే మద్దయ్య, జె సుబ్బరాయుడు, మాద లచ్చుమ్మ, రఘునాథ్, పద్మనాభ కుమార్, హరికృష్ణ, మనోహర్, మధుసూదన్, మద్దయ్య, రామ్ సుబ్బయ్య, మధు సుధాకర్, మునిస్వామి, పెద్దయ్య, వెంకటనారాయణ, శేఖర్, రామచంద్రుడు తదితరులు పార్టీలో చేరారు.

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే

## జగన్‌ను ఆశీర్వదించండి

### – వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు శ్రీదేవమ్మ, బి.వై.రామయ్య



మాట్లాడుతున్న బి.వై.రామయ్య

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి అవడానికి ప్రజలందరూ ఆశీర్వదించాలని పత్తికొండ అసెంబ్లీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవమ్మ, కర్నూలు పార్లమెంటు వైసీపీ ఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరిగారు. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మే 13న జరిగే పోలింగ్ రోజున మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పెండేకల్లు భాస్కర్‌రెడ్డి, తుగ్గలి నివాసరెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి, జిట్టా నగేష్‌యాదవ్, హనుమంతు, నాగభూషణ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, జడ్పీటీసీ పులికొండనాయక్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ గుంతా దేవి, రఘు, వైస్ ఎంపీపీ ఎర్రనాగప్ప, పక్కీరప్ప, సుంకప్ప పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వైసీపీ యువకులు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు అర్బన్ 27వవార్డు వెంకటాద్రినగర్‌కు చెందిన వైసీపీ పార్టీ యువకుడు ప వన్, విక్రమ్, కళ్యాణ్, సిద్ధుతోపాటు 20కుటుంబాలు సోమవారం నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. గౌరు వెంకటరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెరుగు పురుషోత్తంరెడ్డి, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, పుసులూరు ప్రభాకర్‌రెడ్డి, దొడ్డిపాడు మహబూబ్‌బాష పాల్గొన్నారు.

# ఆలూరులో తెదేపా విజయం తథ్యం..

**ఆలూరు, మేజర్‌న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలో తెదేపా విజయం తథ్యమని తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ అన్నారు. సోమవారం ఆలూరు మండలం లోని కరడిగుడ్డం,కురువల్లి గ్రామాలలో వారు.విస్తృత ప్రచారం నిర్వహించారు.వచ్చే ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి వస్తుందని ప్రజలు సైకో జగన్ ను తరిమికొట్టాలని ఉన్నారని అన్నారు.ఆలూరు మండలం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని గతంలో కేవలం తక్కువ ఓట్లతో ఎమ్మెల్యే పదవి కోల్పోయామని అన్నారు.కావున ఆలూరు నియోజకవర్గ ప్రజలు వైసిపి సంక్షేమ పథకాలంటూ అన్ని వస్తువులను పెంచారని డీజిల్, పెట్రోల్ ధరలు ఆకాశానికి చేరాయని అన్నారు.కావున ప్రజలు వైసీపీ మాయ మాటలు నమ్మ వద్దని వచ్చే ఎన్నికల్లో సైకిల్ విజయానికి అందరూ సహకరించాలని కోరారు.అలాగే కురువల్లి


కరడీ గుడ్డం, కురువల్లి గ్రామాలలో ప్రచీరంలో వీరభద్ర గౌడీ

గ్రామ సర్పంచ్ రవి కుమార్ తో పాటు పలు కుటుంబాలు వైసిపి నుండి టీడీపీలోకి చేరారు.వారికి వీరభద్ర గౌడ్ తెదేపా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఎన్నికల సమరానికి మేము సిద్ధం...

- నేడు ఆలూరులో వైసిపి అభ్యర్థి బుసినే విరుపాక్షి నామినేషన్..
- భారీగా హాజరుకానున్న వైకాపా కార్యకర్తలు, నాయకులు..

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి నేడు ఆలూరు తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేయనున్నట్లు అనుచర వర్గాలు తెలిపాయి.


సీఎం జగనన్నతో ఆలూరు వైసిపి అభ్యర్థి బుసినే విరుపాక్షి

మంగళవారం ఆలూరు లో వైసిపి సీనియర్ నాయకులు వైకుంఠం మల్లికార్జున, మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ,కురువ సంఘం నాయకురాలు శశికళ,జడ్పిటిసి ఏరూరు శేఖర్,జడ్పి వైస్ చైర్మన్ బుజ్జమ్మ,మండల కన్వీనర్ మారయ్య,జానార్ధన్, నాయుడు,ఎంపిపి రంగమ్మలతో కలిసి వేయనున్నట్లు ఆయన తెలిపారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రి గా చేయడమే తమ లక్ష్యమని రాష్ట్ర ప్రజలు జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి పేదవాడు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు.సకాలంలో వర్షాలు కురుసి రైతులు పాడిపంటలతో ఆనందంగా ఉన్నారని వారికి రైతు భరోసా కేంద్రాల ద్వారా అదుకొని ఎరువులు, విత్తనాలు అందిస్తున్నారని అన్నారు.ఇల్లు లేని పేదవాడికి ఇల్లు ఇచ్చారని విద్యా,వసతి దీవెన లు అందించి యువతకు అండగా ఉన్నారని అన్నారు.మీకు మంచి చేసి ఉంటేనే ఓటు వేయండి అని అడిగే దమ్మున్న నాయకుడు జగన్ అని అన్నారు.చంద్రబాబు ఎన్నికల హామీలను ప్రజలు


ప్రచీరంలో వైసిపి అభ్యర్థి విరుపాక్షి

నమ్మరని అన్నారు.వైసీపీ మేనిఫెస్టో లో చెప్పిన దానికంటే ఎక్కువగా పథకాలు అందించామని ఆలూరు నియోజకవర్గంలో గతంలో



కొందరు నాయకులు అక్రమార్జన చేశారని డబ్బే లక్ష్యంగా సంపాదించి ఇప్పుడు ఆలూరు లో ముఖం లేక వేరే జిల్లాకు వెళ్లారని అన్నారు.ఇప్పుడు టిడిపి నాయకుడు నాటి వైసిపి నాయకుడు వాటాలు పంచుకొని పాలన చేశారని అన్నారు.ఆలూరు ప్రజలు తనకు అవకాశం కల్పిస్తే నగర డోన,వేదావతి రిజర్వాయర్ లతోపాటు ప్రతి మండలానికి ఒక సమ్మర్ స్టోరేజ్ నిర్మిస్తామన్నారు.అలాగే చిప్పగిరి రైతుల కల అయిన ఏబిసి కెనాల్ కు హంద్రీనీవా నుండి నీటిని అధికారికంగా తెస్తామన్నారు.కావున నేడు ఆలూరు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల కన్వీనర్లు,జడ్పిటిసి,ఎంపిపి, సొసైటీ చైర్మన్ లు కార్యకర్తలు పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇదే తన పిలుపుగా భావించి హాజరుకావాలని వారు కోరారు.

సంక్షేమ పాలన రావాలంటే

# మళ్ళీ జగనన్న సీఎం కావాలి

- ఒక్క అవకాశం ఇవ్వండి.. ఎమ్మిగనూరు అభివృద్ధి చేసి చూపిస్తా
- ఎన్నికల ప్రచారంలో వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మళ్ళీ సంక్షేమ పాలన రావాలంటే మళ్ళీ జగనన్న సీఎం కావాలని.. తనను ఒక్కసారి అవకాశం ఇస్తే ఎమ్మిగనూరు నియోజకవర్గంను అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మిగనూరు వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుక పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక 30,31వ వార్డులో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్ జగన్ అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి... ప్రతి కుటుంబానికి జగన్ పాలనలో లబ్ధి చేకూరిందని అన్నారు. ఒకవైపు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు రాష్ట్ర అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని కావున ప్రజలు కూడా వైసీపీ పాలనే కోరుకుంటున్నారని అందులో భాగంగా తనకు ఒక్కసారి ఎమ్మెల్యే అభ్యర్థి గా గెలిచిన తక్షణమే మీ రుణం తీర్చుకునే పనిలో వుంటా అని భరోసా ఇచ్చారు. తన తో పాటు ఎంపీ అభ్యర్థి గా బరిలో ఉన్న బి వై రామయ్య కు ఓట్లు రెండు ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించాలని అభ్యర్థించారు. సచివాలయం వ్యవస్థ తో గ్రామ





స్వరాజ్యం అంధిచిన మన ముఖ్యమంత్రి పాలన లో మరో ఇదేళ్ళు ఇలాంటి సంక్షేమ, అభివృద్ధి మరో మారు చూద్దాం.. ఇచ్చిన మాట కట్టుబడిగా రాష్ట్రంలో జగనన్న పాలన.. ఇక్కడ మీ రేణుకమ్మ పాలన ఉంటుంది అన్నారు.. ఎన్నికలు వస్తున్నాయి అంటే అపద్ధపు హామీలు తో వచ్చే బాబు కూటమి మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు ప్రచారంలో బుట్టా శివ నీలకంత గారు, వార్డు ఇన్చార్జిలు పాల శ్రీనివాస్‌రెడ్డి, విశ్వనాథ్, గురుదాస్,వార్డ్ నాయకులు హేమలత, రేఖ, సాయి శ్రీనివాసులు, డీలర్ మధు, శ్రీనివాసులు, వెంకటేష్ శివ వినోద్ ఉరుకుందు గిరి ఆంజనేయ శ్రీరాములు తిమ్మప్ప దరగయ్య, రాష్ట్ర కుర్ణి చైర్మన్ బుట్టా శారద, జిల్లా వక్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ బి ఎన్ నాగరాజ్, మున్సిపల్ కోఆప్షన్ మెంబెర్ అబ్రార్, కౌన్సిలర్లు డిష్ కేశవరెడ్డి సుధాకర్,వార్డు ఇన్చార్జిలు విశ్వనాథ రమేష్, కోటకొండ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీలో చేరిన గంజిహళ్లి టీడీపీ నాయకులు

ఎమ్మిగనూరు వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుక, రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ వై రుద్ర గౌడ్ ల సమక్షంలో వేముగోడు మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, పెద్ద మద్రివీడు దస్తగిరిల ఆధ్వరంలో గంజిహళ్లి గ్రామం టీడీపీ నాయకులు వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాజీ సర్పంచ్ పెద్దయ్య, దేవరాజ్, మహేష్, దావీద్, నరసన్న, మారెప్ప, తిక్కయ్య, హిజ్రాయల్ సాలేమాన్, పురుషోత్తం, విజయకుమార్, సుధాకర్ లతోపాటు వారి అనుచరులు100 మంది పార్టీలో చేరారు.

# 10వ తరగతి ఫలితాల్లో డిపాల్‌పాఠశాల హవా

## –100 శాతం ఉత్తీర్ణతతో మండలస్థాయిలో డీ పాల్ స్కూలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**

2023–24 విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో 100శాతం మార్కులు సాధించి మండల మొదటి స్థానంలో నిలిచినట్లు డిపాల్ ఫాదర్ జైసన్ తెలిపారు. సోమవారం 10వ తరగతి ఫలితాలను విద్యాశాఖ విడుదల చేసింది. ఈ ఫలితాల్లో డీపాల్ పాఠశాల విద్యార్థులు 100 శాతం సాధించి హవా చాటుకున్నారు. ఈ సందర్భంగా ఫాదర్ మాట్లాడుతూ డిపాల్ పాఠశాల నుంచి 150 మంది విద్యార్థులు 10 పరీక్షల్లో పాల్గొనగా 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 45, 500పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 60, 450పైగా 24 మంది, 400 పైగా 15 మంది, 400తక్కువగా 6 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు. లోకేష్ 590 మార్కులు సాధించి మొదటి స్థానంలో, 586 మార్కులతో త్రిష , తబస్సుమ్ రెండవ స్థానం, 585 మార్కులతో తనుశ్రీ 3వ స్థానం, 584 మార్కులతో ఆదిత్య, శ్రీవల్లిలు 4వ స్థానం, 582 మార్కులతో సాయి, జాహ్నవి, మానసలు 5 స్థానంలో నిలిచారన్నారు. పది ఫలితాల్లో విద్యార్థులందరూ పాస్ కావడంతో ఫాదర్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తు విద్యార్థులను అభినందిచారు.

## పది ఫలితాల్లో కస్తూరిభా పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న కస్తూరిభా గాంధి పాఠశాల ప్రిన్సిపల్ శ్యామల, ఉపాధ్యాయురాళ్లు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**

పది ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించి కెజిబి విద్యాలయాల్లో జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని ఆత్మకూరు కస్తూరిభా గాంధి పాఠశాల ప్రిన్సిపల్ వి. శ్యామల తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వి. శ్యామల మాట్లాడుతూ 2023–2024 విద్యాసంవత్సరంలో కస్తూరిభా పాఠశాల నుంచి 37 మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొనగా 37 మంది పాసైనట్లు తెలిపారు. 569 సాధించి సి. హంసిక పాఠశాల మొదటిస్థానంలో, 544 మార్కులు సాధించి సి. జాస్మిన్ రెండవ స్థానంలో, 534 మార్కులు సాధించి ఎం. మౌనిక 3వ స్థానంలో నిలిచిందన్నారు. పదిలో ఉత్యంత ప్రతిభ కనపరిచి 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ శ్యామలతో పాటు ఉపాధ్యాయురాళ్లు, సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తు విద్యార్థులను అభినందించారు.

## నాలుగు నామినేషన్‌లు దాఖలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**

శ్రీశైలం నియోజకవర్గ కేంద్రం ఆత్మకూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వివిధ పార్టీల నుంచి 4 నామినేషన్‌లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుధారాణి తెలిపారు. సోమవారం బహుజన్ సమాజ్ పార్టీ నుంచి శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లె చంద్రశేఖర్, టిడిపి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి తరువున సి. కలిముల్లా రెండవ నామినేషన్‌ను, సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా మహ్మద్ యునూస్, జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ నుంచి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా చింత నాగేశ్వరరావు రెండవ నామినేషన్‌లు దాఖలు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 11 నామినేషన్లు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో దాఖలైనట్లు ఆమె తెలిపారు.



బిఎస్‌పి పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న పల్లె.చంద్రశేఖర్



మొదటి స్థానం సాధించిన విద్యార్థినిని అభినందిస్తున్న కరస్పాండెంట్

# ప్రభుత్వ పాఠశాలలలో ఉత్తమ ప్రతిభ

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :–**

సోమవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని మండల విద్యా శాఖాధికారిణి యశోద ఒక ప్రకటనలో తెలిపారు.

మండల వ్యాప్తంగా ఉన్న 9 ప్రభుత్వ పాఠశాలలలో 434 మంది విద్యార్థులకు గాను 384 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో ఉత్తీర్ణులయ్యారు. బండిఆత్మకూరు జడ్పీహెచ్ఎస్‌కు చెందిన బి. వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్‌కు చెందిన కార్తిక్‌లు 574 మార్కులతో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో అత్యున్నత ప్రతిభ కనబరచారని ఎంఈవో యశోద, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుల్ రాఫి తెలిపారు. తర్వాత లింగాపురం జడ్పీహెచ్ఎస్ స్కూల్ కు చెందిన విద్యార్థిని నాగార్జునసాయి 533 మార్కులతో, కెజిబీవీ విద్యార్థిని శిల్పా 527 మార్కులతో, ఈర్నపాడు జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని మౌనిక 517 మార్కులతో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. శింగవరం హైస్కూల్‌లో ఉత్తీర్ణత శాతంలో మండలంలో మొదటి స్థానంలో నిలువగా తర్వాత స్థానంలో మోడల్ స్కూల్ నిలిచింది. లింగాపురం హైస్కూల్ మండలంలో చివరి స్థానంలో 50% ఫలితాలతో నిలిచింది. మండలంలో ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలు కనబరచిన విద్యార్థులను, బోధనా సిబ్బందిని మండల ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి అభినందించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మండలంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చదివించేందుకు కృషి చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

**– ప్రభుత్వ పాఠశాలలలో 89% విద్యార్థుల ఉత్తీర్ణత**
**– విద్యార్థులకు అభినందనలు**
**తెలిపిన ఎంపీపీ దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి**



కార్తిక్ మోడల్ స్కూల్ విద్యార్థి 574 మార్కులు



బి.వెంకటేశ్వర్లు జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థి 574 మార్కులు

# గడివేములలో శ్రీరాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ













పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులు

**గడివేముల, మేజర్‌న్యూస్ :**

గడివేముల మండలంలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు. ప్రథమ స్థానంలో యస్.కమీరా ఈవో యస్. ఖాజాపిర్ 574/600 మార్కులు, ద్వితీయ స్థానంలో కె. నందకిశోర్ S/o కె. మల్లయ్య 572/600, కె.ఈశ్వర్ S/o కె.రామసుబ్బయ్య 572/600 మార్కులు, తృతీయ స్థానంలో యన్. ముఖేష్ S/oయన్.మహేశ్వరగౌడ్ 566/600 మార్కులను సాధించారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి 500 మార్కులకు పైగా రావడం జరిగినది. 500 మార్కులకు పైగా 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యం.రామేశ్వరరావు ఏవో శ్రీయం. బి.యన్. రాఘవేంద్రరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## మండలంలో ఆదర్శ పాఠశాల మొదటి స్థానం

**– పదవతరగతి ఫలితాలలో**

# జిల్లాలో మిడ్తూరు మండలం చివరి స్థానం

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :**

మిడ్తూరు మండల కేంద్రమైన ఆదర్శ పాఠశాలలో నందికొట్కూరుకు చెందిన శ్రావ్యశ్రీ 591 మార్కులు, మండల టాపర్‌గా రెండవ స్థానంలో 582, మూడవ స్థానంలో భరత్ 580 మార్కులు సాధించారు. వీరంతా మిడ్తూరు ఏపీ మోడల్ స్కూల్‌కు చెందినవారే. కస్తూరిబా పాఠశాలలో బి.లలిత 504 మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది. కస్తూరిబా పాఠశాలలో 82% మంది పాసయ్యారు. ఏపీ మోడల్ స్కూల్‌లో 87% మంది పాసైనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సలీం తెలిపారు. అంతేకాకుండా మిడ్తూరు మండలం నంద్యాల జిల్లాలో ఫలితాలలో 29 మండలాలకుగాను మిడ్తూరు మండలం పదవ తరగతి ఫలితాలలో చివరి స్థానం నిలిచింది. మండలం మొత్తం 69.11% మాత్రమే విద్యార్థులు పాసయ్యారు. గతంలో కూడా ఈ మండలం చివరి స్థానంలో ఉండటం గమనార్హం. పదవ తరగతి ఫలితాలలో ఫైయిల్ వారికి సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుండి జూన్ 3 వరకు నిర్వహించనున్నారు. విద్యార్థులు రీకౌంటింగ్, రీవాల్యుయేషన్ మంగళవారం నుండి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.





మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**– పదవ తరగతి ఫలితాలలో శ్రీవాణి స్కూల్ విద్యార్థుల ప్రతిభ**

నందికొట్కూరు పట్టణంలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 100 కు 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. నందికొట్కూరు పట్టణంలో శ్రీవాణి స్కూల్ విద్యార్థులు పల్లవి 584 మార్కులతో, సౌమ్య 582 మార్కులతో ద్వితీయ స్థానంలో, మూడవ స్థానం టి.చేతన్‌శర్మ 577 మార్కులతో నిలిచారు. శ్రీవాణి స్కూల్ విద్యార్థుల ప్రతిభ 100కు 100% ఉత్తీర్ణత సాధించడం చాలా ఆనందంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాదేవి విద్యార్థులతో ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. ఈ యొక్క స్కూల్‌లో వీరితో పాటు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మరియు ఆటలలో కూడా విద్యార్థులు రానించడం అభినందనీయమన్నారు.

# పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**
పదవ తరగతిలో సోమవారం వెలవడిన ఫలితాలో మండల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు.హొళగుంద మండలంలోని వివిధ గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలో,కెజిబివి గురుకుల విద్యాలయంలో గత నెలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షను విద్యార్థులు రాశారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 314 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 113 మంది మాత్రమే ఉత్తీర్ణులు అయ్యారు.35.99 శాతం వచ్చింది. కాకి అక్షయ 565/600 మార్కులు సాధించి పాఠశాల టాఫర్‌గా నిలిచింది.ద్వితీయ స్థానంలో ఆర్.హిందుజ 560/600 మార్కులు,తృతీయ స్థానంలో సి,నుస్కాన్ 540/600 మార్కులు సాధించారు.ఆదేవిధంగా ఇంగళదహల్ ఉన్నత పాఠశాలలో 33 మంది పత్తీర్ణులు అయ్యారు.67.35 శారం రాగ పాఠశాల టాఫర్‌గా పి.హెచ్.మహేశ్ 515 మార్కులు,హెబ్బటం ఉన్నత పాఠశాలలో 29 మంది ఉత్తీర్ణులు కాగ 37.66 శాతం వచ్చింది.ఎఆర్.సాయికుమార్ 487 మార్కులు సాధించాడు.ఎల్లార్తి కన్నడ ఉన్నత పాఠశాలలో 7 మంది ఉత్తీర్ణులు కాగ 36.84 శాతం వచ్చింది.వై.భవాని 500 మార్కులు సాధించింది.గజ్జహళ్లి ఉన్నత పాఠశాలలో 4 మంది ఉత్తీర్ణులు కాగ,14.81 శాతం వచ్చింది.ఎం.సరస్వతి 347 మార్కులు సాధించింది.సుళవాయి ఉన్నత పాఠశాలలో 14 మంది ఉత్తీర్ణులు కాగ,48.28 శాతం వచ్చింది.జి.గాదిలింగప్ప 464 మార్కులు సాధించాడు.హొళగుంద కెజిబివి గురుకుల విద్యాలయంలో 6 మంది ఉత్తీర్ణులు కాగ,16.22 శాతం వచ్చింది.టీ.పార్వతి 437 మార్కులు సాధించింది.ఆయా పాఠశాలలో పదిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యాశాఖాధి కారులు అభినందించారు.


కె.అక్షయ


ఆర్.హిందుజ


సి.ముస్కాన్

## ముద్దటమాగిలో వైసీపీలోకి
# 250 కుటుంబాలు చేరారని చెప్పటం ఆవాస్తవం


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**
హొళగుంద మండలం ముద్దటమాగి గ్రామంలో టీడీపీ పార్టీ నుండి వైసీపీలోకి 250 కుటుంభాలు చేరినట్లు చెప్పడం ఆవాస్తవం అని ఆగ్రామ టిడీపీ నాయకులు భీరప్ప,చాగప్ప,గాదిలింగ,హనుమంతప్ప, చిన్న గాదిలింగ,మల్లప్ప,బసవరాజు,పెద్ద గాదిలింగ, వెంకటరెడ్డిలు చెప్పారు.సోమవారం సాయంత్రం టీడీపీ మండల కన్వీనర్ టి.తిప్పయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ నెల 19వ తేదిన గ్రామానికి వచ్చిన వైసీపీ అభ్యర్థి వీరుపాక్షి సమీక్షంలో 250 కుటుంభాలు చేరారని వార్ వన్ సైడ్ అయిందని ప్రకటించడం ఎంతవరకు సమంజసమన్నారు.ఎందుకంటే గ్రామంలో ఉండేది 220 కుటుంభాలు ఉన్నాయని 250 కుటుంభాలు చేరారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.గ్రామంలో కట్టా ఉందని వీరుపాక్షి ఆన్నా వచ్చాడు రండి అంటు ఆ కట్టా మీద కూర్చున్న వాళ్ళను తీసుకుని వచ్చి టీడీపీని వీడి వైసీపీలోకి చేరినట్లు ప్రకటించారని మది ఆవాస్తవం అంటు వారు ఖండించారు.టీడీపీని వీడి పోలేదన్నారు.కురువ కులానికి చెందిన టీడీపీ ఎంపీ ఆభ్యర్థి బస్తిపాటి నాగరాజు,ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడ్‌కే మా ఓట్లు వేసి గెలిపిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.కన్వీనర్ తిప్పయ్య మాట్లాడుతూ ఈ సారీ టీడీపీ జెండాను ఎగరవేస్తామన్నారు.ఈ కార్యాక్రమంలో ముస్లీం మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఆదాం,ద్వారక తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పదవ తరగతిలో
# కొనసాగిన ప్రవేట్ పాఠశాలల హావా

**చాగలమర్రి :మేజర్ న్యూస్**
చాగలమర్రి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల కు సంబధించి 574 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షకు హాజరుకాగా 437 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 76. ప్రభుత్వ పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ఎం. మోమిన్ 573 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతల చెరువు కు చెందిన వై స్నేహలతా రెడ్డి 557 మార్కులతో ద్వితీయ స్థానంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన కె.వి.ప్రవీణ 550 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పదవ తరగతి పరీక్షకు 186 మంది హాజరుకాగా 175 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 94.. ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల్లో సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల కు చెందిన ఓ ప్రవల్లిక 579 మార్కులతో ప్రథమ స్థానంలో అజీమ్ బ్రిలియంట్ పాఠశాల కు చెందిన ఏ శివ లతా 577 మార్కులతో ద్వితీయ స్థానంలో, రాఘవేంద్ర హై స్కూల్ కు చెందిన ఎన్ గౌతమ్ 576 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. మొత్తంమీద చాగలమర్రి మండలంలోని 760 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షకు హాజరుకాగా 612 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 81. సాధించడం జరిగింది. మండల పరిధిలోని బర్డ్స్ ఉన్నత పాఠశాలలో 34 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 33 మంది పాసయ్యారు. ఎం సమీర్ అహ్మద్ 544 సాధించి స్కూల్ టాపర్గా నిలిచారని బర్డ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వలపర్లపాల్ రాజారావు తెలిపారు ఈ మేరకు విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు సింధూర ను ఉపాధ్యాయులను అనుభవించారు పాసైన విద్యార్థులు అందరిని మండల విద్యాశాఖ అధికారిని అనురాధ అదనపు విద్యాధికారి న్యాయాతుల ప్రధానోపాధ్యాయులు కోటయ్య, జీవయ్య విజయలక్ష్మి, వెంకటేశ్వర రెడ్డి, ప్రైవేట్ ప్రధాన ఉపాధ్యాయులను సింధూర నళిని ప్రియదర్శిని అభినందించారు


మండల టాపర్‌గా నిలిచిన సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థిని ప్రవల్లిక


చింతలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి ర్యాంకు సాధించిన వై స్నేహలత రెడ్డి.


మండలంలోని ముత్యాలపాడు బర్డ్స్ఉన్నత పాఠశాలలో ప్రథమ స్థానం ఎం సమీర్ అహ్మద్

# 33 మంది వాలంటీర్ల రాజీనామా

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :**
కోవెలకుంట్ల మండలంలో గ్రామ వాలంటీర్ల రాజీనామాలు సోమవారం 33 మంది చేసినట్లు ఎంపీడీవో సయ్యద్ ఉన్నిసా తెలిపారు. గుల్లదుర్తి-22 మంది, కోవెలకుంట్ల-1 -ముగ్గురు, కోవెలకుంట్ల-2లో ఒక్కరు, కోవెలకుంట్ల-3లో ఇద్దరు, కోవెలకుంట్ల-5లో ఒక్కరు, కలుగొట్లలో ముగ్గరు వాలంటీర్లు రాజీనామాలు చేశారన్నారు. ఈ వాలంటీర్లు స్వచ్ఛంధంగా వచ్చి తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవోకు అందించారు.

# జంపు జిలానీతో ఊపందుకున్న రాజకీయాలు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :**
ఎన్నికల తేది సమీపిస్తుండడంతో కోవెలకుంట్ల మండలంలో జంప్ జిలానీలతో రాజకీయాలు ఊపందుకుంటున్నాయి. వైఎస్సార్‌సీపీ, టీడీపీ నాయకుల మధ్య బనగానపల్లె నియోజకవర్గంలో నువ్వా నేనా అన్నట్లుగా రసవత్తర పోరు సాగనుంది. దీంతో ఇరు పార్టీలు ఆయా గ్రామాలలో రాజకీయ సమీకరణలకు తెర లేపుతుండడంతో చోటా మోటా నాయకులు పార్టీలు మారుతుండడంతో ఆయా గ్రామాల నాయకులు తమ పార్టీల బలాన్ని తెలుసుకునేందుకు పార్టిలో చేర్చుకునేందుకు తెర లేపుతుండడంతో మండలంలోని కోవెలకుంట్ల, భీమునిపాడు, బిజనవేముల, గుల్లదుర్తి, గుంజలపాడు గ్రామాలలో పార్టిలలో చేరికలు ఎక్కువవుతున్నాయి. ఆ పార్టి నుండి ఈ పార్టికి జంప్ అవుతుండడంతో పోరు మరింత రసవత్తరంగా మారే అవకాశం ఉంది. ఇప్పటికే ఆయా పార్టిల నాయకులు కండువాలు కప్పి పార్టిలోకి ఆహ్వానిస్తుండడంతో గ్రామాలలో ఒక పార్టి నుంచి మరొక పార్టిలలో జంప్ జిలానీలు చేరుతున్నారు. ఆయా గ్రామాల వారిగా పార్టిలకు సంబంధించిన ఓట్ల శాతాన్ని అంచనా వేసుకుంటూ నాయకులు పావులు కదుపుతున్నారు. దీంతో మండలంలో రాజకీయం ఆసక్తికరంగా మారింది.

# గజ్జహళ్లిలో ఘనంగా ఉచ్చాయోత్సవం

★ నేడు పోతులింగేశ్వరస్వామి రథోత్సవం


ఉచ్చాయోత్సవాన్ని నిర్వహిస్తున్న భక్తులు

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**
హొళగుంద మండలం గజ్జహళ్లి గ్రామంలో శ్రీ పోతులింగేశ్వరస్వామి ఉచ్చాయోత్సవాన్ని సోమవారం సాయంత్రం భక్తులు ఘనంగా నిర్వహించారు.స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి సాయంత్రం భక్తులు ఉచ్చాయోత్సవాన్ని నిర్వహించారు.మంగళవారం హంపి పౌర్ణమి రోజున స్వామి వారి రథోత్సవ కార్యాక్రమం జరగుతుంది.బుధవారం లంకాదాహన కార్యాక్రమాలు జరగుతాయి.ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హజర్‌కానున్నారు.

## అభివృద్ధి సంక్షేమానికి
# పట్టం కట్టండి : ఎమ్మెల్యే గంగుల

**చాగలమర్రి : మేజర్ న్యూస్**
రాష్ట్రంలో జరుగుతన్న సార్వత్రిక ఎన్నికల్లో అభివృద్ధి,సంక్షేమానికి పట్టం కట్టాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి కోరారు.సోమవారం చాగలమర్రి పట్టణంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆయనకు జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ షేక్ బాబూలాల్ ఆధ్వర్యంలో వైసీపి నాయకులు,కార్యకర్తలు గజమాలలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట వేసిన వైసీపీకి పట్టం కట్టాలని ఎమ్మెల్యే గంగుల పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఆళ్లగడ్డ నుండి తనను,నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డి లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వీరభద్రుడు,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి రమణ,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, వైసిపి నాయకులు వైస్ ఎంపిపి రఫి,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం,ఉప సర్పంచ్ సోహెల్, వార్డు సభ్యులు బ్రాందిన్, పెయింటర్ షరీఫ్, ఆర్ఎస్‌రమణ,చక్రం బీడి షబ్బీర్,నాయబ్ రసూల్,ఖాదర్ బాష,గేట్ల మాబు,ఐడియా బాబు,నాగేంద్ర,షబ్బీర్, వలిసా గారి రఫీ ప్రచార కార్యదర్శి పెయింటర్ షరీఫ్ పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గంగుల

సూర్య మంగళవారం | 23 ఏప్రిల్ 2024

# వేసవి దుక్కులు ఎంతో మేలు



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

**చాగలమర్రి : మేజర్ న్యూస్**

పంట పొలాల్లో వేసవి దుక్కులు చేయడం వల్ల పంట దిగుబడులకు ఎంతో మేలు కలుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు తెలిపారు.సోమవారం మండలం లోని మద్దూరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ రకాల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలుపు యాజమాన్య ప్రక్రియ వేసవికాలం నుంచి చేపడితే కలుపు మందులను ఆశ్రయించకుండా రైతులు ప్రత్యామ్నాయ పద్ధతులపై దృష్టి సారించడానికి వీలు కలుగుతుందన్నారు . అంతే కాకుండా భూమిని లోతు దుక్కులు దున్నడం వల్ల మిగిలిపోయిన కలుపు మొక్కలను పూర్తిగా నాశనం చేయవచ్చన్నారు. అలాగే రైతులు ఎవరైనా వారిపొలంలో భూసార పరీక్షలు చేయించదల్చుకున్నా రైతులు అందుబాటులో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రాలలో కాని జిల్లా భూసార పరీక్ష కేంద్రాలలో భూసార పరీక్ష చేయించుకో వచ్చన్నారు.రైతులకు కావలసిన ఎరువులు రాబోవు ఖరీఫ్ పంట కాలానికి అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# నీతి నిజాయితీ పార్టీ అభ్యర్థిగా
## చుండూరు వెంకటరమణ నామినేషన్




నామినేషన్ వేస్తున్న దృశ్యం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :**

నీతి నిజాయితీ పార్టీ తరపున ఆళ్లగడ్డ నియోజకవర్గం అభ్యర్థిగా చుండూరు వెంకటరమణ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఆయన తమ నామినేషన్ పత్రాలను ఆళ్లగడ్డ ఎన్నికల అధికారి, నంద్యాల ఆర్డిఓ మల్లికార్జున్ రెడ్డికి అందజేశారు.

# పదవతరగతి పరీక్షలలో
## గోనెగండ్ల విద్యార్థుల ప్రతిభ

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :**

పదవ తరగతి పరీక్షలలో గోనెగండ్ల మండలంకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. 582 మంది విద్యార్థులకు గాను 333 మంది విద్యార్థులు ఉత్తిర్ణీత సాధించారు. పరీక్షకు 278 మంది బాలురు హజరు కాగా 142 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అలాగే బాలికలలో 304 మందికి గాను 191 మంది బాలికలు ఉత్తీర్ణులయ నరు. 57.22 శాతం సాధించారు. ఇక గోనెగండ్ల మోడల్ స్కూల్ లో 99 మంది విద్యార్థులకు గాను 82 మంది విద్యార్థులు పాస్ ఉత్తీర్ణులయ్యారు. అందులో శిల్ప 552 మార్కులు సాదించి మండలంలో ప్రధమస్థానం నిలిచారు. అలాగే వెంకటరాముడు 545 మార్కులు సాధించి రెండవస్థానంలో నిలిచారు. ఉదయ్ 533 మార్కులు సాధించి తృతీయ స్థానం నిలిచినట్లు మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు షహనాపర్విన్ తెలిపారు.



552 మర్కులు సాధించిన గోనెగండ్ల శిల్ప



545 మార్కులు సాధించిన గోనెగండ్ల వెంటకరాముడు



533 మర్కులు సాధించిన గోనెగండ్ల ఉదయ్

# పదిలో 70 శాతం ఉత్తీర్ణత : మండల టాపర్‌గా సుస్మిత



కొత్తపల్లి



సుష్మిత




వర్షిని

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :**

పదవ తరగతి పరీక్షల్లో కొత్తపల్లి మండలంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి శ్రీరాములు సోమవారం తెలిపారు. సోమవారం వెలుబడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీ రాజరాజేశ్వరీ పాఠశాలకు చెందిన సుష్మిత 567 మార్కులు సాధించిన ప్రథమ స్థానంలో నిలిచారు. దుద్యాల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన వర్షిని 564 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన భార్గవి 563 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారు. మండలంలో మొత్తం 295 మందికి గాను 207 మంది ఉత్తీర్ణత సాధించి 88 మంది విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయినట్లు తెలిపారు. ముసలిమడుగు జిల్లా పరిషత్ 51 శాతం, కొత్తపల్లి జిల్లా పరిషత్ 62 శాతం, కస్తూరిబా పాఠశాల 82, గోకవరం జిల్లా పరిషత్ 89 శాతం, దుద్యాల జిల్లా పరిషత్ 72, శివపురం జిల్లా పరిషత్ 78, పాలెంచెరువు ఆశ్రమ పాఠశాల 33, రాజరాజేశ్వరీ పాఠశాల 87.5 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను మండల అధికారులు, ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

# ఐదు నియోజకవర్గాల్లో అభ్యర్థులతో ప్రచారం



కరపత్రాలను విడుదల చేస్తున్న అభిరుచి మధు

**– నంద్యాల – నందికొట్కూరు నియోజకవర్గాల్లో మోడీ పథకాలతో ప్రచారం**

**– నేటి నుంచి జిల్లాలో బీజేపీ ప్రచారం**

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**

సార్వత్రిక ఎన్నికల్లో పొత్తు ధర్మం పాటించని నియోజకవర్గ అభ్యర్థుల ప్రచారానికి దూరంగా ఉంటున్నట్లు నంద్యాల జిల్లా కో ఆర్డినేటర్ అభిరుచి మధు అన్నారు. నంద్యాల జిల్లాలో ఆళ్ళగడ్డ, బనగానపల్లె, ఆత్మకూరు, డోన్, పాణ్యం నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులతో ప్రచారంలో పాల్గొంటామన్నారు. నంద్యాల, నందికొట్కూరు నియోజకవర్గాల్లో బీజేపీ ఒంటరిగా మోడీ పథకాలతో ప్రచారం చేపడుతుందన్నారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రచారాలకు శ్రీకారం చుడుతున్నట్లు వెల్లడించారు. నంద్యాల, నందికొట్కూరు మినహా నియోజకవర్గాల అభ్యర్థులు పొత్తు ధర్మం పాటిస్తున్నారన్నారు. ఆయా నియోజకవర్గాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలతో కలసి ప్రచారాలు నిర్వహిస్తున్నారన్నారు. నంద్యాల, నందికొట్కూరు విషయాన్ని రాష్ట్ర అధిష్ఠాన దృష్టికి తీసుకెళ్ళామన్నారు. రెండు నియోజకవర్గాల్లో బీజేపీ పథకాలతో ప్రజల్లోకి వెళ్తున్నామన్నారు. పదేళ్లలో మోడీ అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తామన్నారు. మంగళవారం ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాలకు శ్రీకారం చుడుతున్నామన్నారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యేగా గెలిపించండి. అభివృద్ధి ఎంతో చూపిస్తా : గౌరు చరితరెడ్డి



ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షోలో టీడీపీ అభ్యర్థి గౌరు చరితరెడ్డి

**గడివేముల, మేజర్‌న్యూస్ :**

గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో పాణ్యం నియోజకవర్గం దోపిడీ కబ్జాకోరుల హయాంలో సర్వనాశనం చేశారని రాష్ట్రాన్ని ఆదాయం అభివృద్ధిలోకి తీసుకెళ్ళాలంటే టీడీపీ పార్టి అధికారంలో రావాల్సిన అవసరం ఉందన్నారు. సోమవారం నాడు గడివేముల మండల పరిధిలోని ఆళ్ళగడ్డ, బూజనూరు, గ్రంధివేముల, దుర్వేసి, కొరటమద్ది గ్రామాల్లో పాణ్యం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితరెడ్డి రోడ్ షో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో ఉన్న ఆదాయ వనరులన్ని వైకాపా నాయకులు దోచుకుతిన్నారని సెంటు భూమిని కూడా వదలలేని ఆరోపించారు. ప్రభుత్వ పథకాలలో అవినీతిని ప్రోత్సహించి జేబులు నింపుకున్నారని, ప్రతి వర్గాలకు గత ప్రభత్వ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలను కార్పోరేషన్లను నిర్వీర్యం చేశారన్నారు. మహిళలకు పెద్దపీట వేసిన టీడీపీ ప్రభుత్వాన్ని పథకాలను తీసివేసి రాక్షస ఆనందం పొందారని వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. స్థానికంగా అలగనూరు రిజర్వాయర్ మరమ్మత్తు చేయకుండా ఐదు సంవత్సరాల నుండి పూర్తిస్థాయిలో పనిరాకుండా చేశారని విద్యా, వైద్యం, వ్యవసాయ రంగం నిర్వీర్యం చేశారన్నారు. పాణ్యం నియోజకవర్గంలో మట్టి మాఫియా కబ్జా డబల్ రిజిస్ట్రేషన్లు అన్ని వ్యవస్థలను గుప్పిట పెట్టుకొని సామాన్యులకు ఉద్యోగులను ఇబ్బంది పెట్టారన్నారు. ధరలను పెంచి మధ్య తరగతి ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారన్నారు. కరెంటు బిల్లు ముట్టుకుమటే షాక్ కొడుతుందని మద్యపాన నిషేదం అంటూ సొంత బ్రాండ్లను మార్కెట్లో వదిలి అధిక ధరకు సారాను సీసాలో నింపి జేబులు నింపుకుంటున్నారని ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటునాని ప్రజలు అభివృద్ధిపై వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని నిల దీయాలన్నారు. ఈసారి టీడీపీ ప్రభుత్వం వస్తేనే సూపర్ సిక్స్ పథకాలతో మహిళలకు పెద్దపీట వేస్తూ ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, రైతులకు రైతు భరోసా కింద ఏడాదికి 25000 లబ్ధి చేకూరుస్తామన్నారు. యువతకు నెలకు 1500లు భృతిగా ఇస్తామన్నారు. డిగ్రీ చదువుకున్న యువతకు 3000, 18 సంవత్సరాలు నిండిన ఆడపడుచులకు 1500, పింఛన్లు పెంచి 4000 ఇస్తామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఇంట్లో మహిళలకు ఒక్కొక్కరికి సంవత్సరానికి తప్పకుండా మన చంద్రబాబునాయడు గారిని ముఖ్యమంత్రిని చేసుకుంటే మన జీవితాలు బాగుపడతాయన్నారు. మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే రాబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లు కూడా నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, పాణ్యం టీడీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అయిన తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాస్‌రెడ్డి, బి.సీతారాంరెడ్డి, పంట రామచంద్రరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, కత్తి శివారెడ్డి, బత్తుల సుభద్రమ్మ, ఒడ్డు లక్ష్మిదేవి, బిఎస్ రాంభూపాల్‌రెడ్డి, దుర్వేసి కిట్టు, దేరెడ్డి నాగభూపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రమణ, రాచమల్లు శ్రీనివాసులు, కంది శ్రీను, భూపాల్, పి.శ్రీను, నగరి వెంకటేశ్వర్లు, తలారి రవి, ఎన్ శివశంకర్, బివిఎన్ రాజు, గిరిబాబు, యుగంధర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి,ఎస్ఎ. రఫిక్, ఎస్ఏ ఫరూక్, షేకవలి, ఎస్ఏ ఖాలిద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసిపి అభ్యర్థి వై. బాలనాగిరెడ్డి ఫ్యాన్ గుర్తుకే మీ ఓటు..

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :**
పెద్దకడుబూరు మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలో సోమవారం మంత్రాలయం నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన వై. బాల నాగిరెడ్డి ఫ్యాన్ గుర్తుకే మీఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వై. బాలనాగిరెడ్డి కుటుంబ మహిళసభ్యులు వైసిపి మండల నాయకులు కార్యకర్తలు కలసి ప్రతి గడపగడపకు వెళ్లి ఓటర్లును అభ్యర్థించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు పరచిన పలు సంక్షేమ పథకాలు అందిన ప్రతి కుటుంబ సభ్యులు బాలనాగిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని. అంతేకాకుండా ఆయన ప్రజలు మనషి ప్రజలకోసం నిరంతరం పని చేసే వ్యక్తి అని ప్రజలకు ఎళ్ళవేళల అందుబాటులో ఉంటూ పేదలకు ఎ కష్టాలు వచ్చిన అండగా ఉంటాడని వారు అన్నారు అన్నారు. అలాగే జిల్లా వైసిపి ఎంపీ అభ్యర్థిగా బి. వై రామయ్య కు మంత్రాలయం నియోజకవర్గం



వైసిపి అభ్యర్థి వై. బాలనాగిరెడ్డి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి. రోడ్డు డెవలెప్ మెంట్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి. నాయకులు రవిచంద్రారెడ్డి. మాజీ ఎంపిటిసి ఎల్లప్ప. సర్పంచ్ రాలు. హనుమంత రెడ్డి. గ్రామ నాయకులు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దకడుబూరులో పదిలో141మంది ఉత్తీర్ణత...

**- 64.68 శాతం ఉత్తీర్ణత..**
**- పాఠశాల టాపర్ల గా బోయదివాకర్ 560మార్కులు -**
**ఎపి మోడల్ స్కూల్ విద్యార్థి శ్రేయజకు 563మార్కులు.. కెజిబివీజి పాఠశాల విద్యార్థి**
**- లక్ష్మిదేవికి 519మార్కులతో ఉత్తీర్ణత...**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :**
రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పబ్లిక్ పరీక్షఫలితాలు సోమవారం విడుదల చేయడంతో పెద్దకడుబూరు మండలంలోని పెద్దకడుబూరు జడ్పీ పాఠశాల. మోడల్ స్కూల్. కెజిబిజివి పాఠశాలకుచెందిన మొత్తం 218మందివిద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాయగ అందులో 141మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అంతేకాకుండా 64.68 శాతం నమోదు అయిందని అయా పాఠశాలలకు చెందిన మో డల్ స్కూల్ ప్రిన్సిపాల్ రంగన్న జడ్పీ పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు రాజేశ్వరి సోమవారం విలేకరులకు తెలిపారు. అలాగే పెద్దకడుబూరు జడ్పీపాఠశాలలో 87 మందికి గాను 31మంది విద్యార్థులు ఉత్తీర్ణత అయినట్లు అందులో స్కూల్ టాపర్ గా బోయదివాకర్ అనే విద్యార్థికి 560మార్కులు. అలాగే ఈడిగ వీరాంజి నేయులు అనేవిద్యార్థికి 528మార్కులుసాదించారు అలాగే కె.రాఘవేంద్ర అనేవిద్యార్థికి 206మార్కులు రావడం జరిగిందన్నారు. అధేవిధంగా ఎపి మోడల్ స్కూల్ నందు శ్రేయజ అనేవిద్యార్థికి 563మార్కులతో మండల టాపర్ గా నిలిచింది. ఆశీర్వాదం అనే విద్యా ర్థికి 561మార్కులతోసెకెండ్ టాపర్ గా నిలిచాడు. మహాలక్ష్మి అనే విద్యార్థినికి558మార్కులు రావడం జరుగుతుందని తెలిపారు. కెజిబిజివి పాఠశాల నందు 33మంది విద్యార్థుల పరీక్షలు రాయగా అందులో 24మందిబాలికలు ఉత్తీర్ణత సాధించారు. అందులో లక్ష్మీదేవి విద్యార్థినికి 519మార్కులు. కెజి శ్రావణి 482. కెజిసుస్మితకు451. జి. నాగలక్ష్మికి. 451. టాపర్లుగా నిలిచి 37శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా అయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినందున హర్షం వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు.



Boya Diwakar..560 first place.
Ediga veeranjineyulu...528 second place B
Raghavendra..506..third place



# పదిలో అద్భుత ఫలితాల్లో ఆదర్శ పాఠశాలు

పదిలో అద్భుత ఫలితాల్లో ఆదర్శ పాఠశాల
మహానంది, మేజర్‌న్యూస్ : మహానంది మండల పరిధిలో సోమవారం వెలువడిన ఫలితాల్లో ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. మొత్తం 97 మంది విద్యార్థులు పరీక్షలు రాగా 91 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఓ రామ సుబ్బయ్య, ప్రిన్సిపల్ లక్ష్మణరావు తెలిపారు. ఇందులో వహిదా అనే విద్యార్థి 578 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలలో మండల టాపర్‌గా నిలిచారన్నారు.

ఈ ఏడాది అత్యున్నత ఫలితాలు సాధించినట్లు మొత్తం 94 శాతం ఫలితాలను సాధించగలిగా మన్నారు. అధిక మార్కులు సాధించిన వహిదాతోపాటు గంగిశెట్టి లలిత 574, హిమసాయి 551 సాదించారన్నారు. ఇందులో ప్రథమ శ్రేణి 71, ద్వితీయ శ్రేణిలో 14, తృతీయ శ్రేణిలో 6 ఉత్తీర్ణత సాధించగా కేవలం 6 మంది విద్యార్థులు మాత్రమే ఫెయిల్ అయ్యారన్నారు. అలాగే మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో తిమ్మాపురం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ 81.4, గోపవరం జడ్పీహెచ్‌ఎస్ 70.1 శాతం, గాజులపల్లె జడ్పీహెచ్‌ఎస్ 76.7, కెజిబిబిలో 97.4, మహానంది గిరిజన ఆశ్రమ పాఠశాలలో 43.8, ఎస్‌ఆర్‌కెజిడి ఎయిడెడ్ పాఠశాలలో 42.9, విజివి ఎయిడెడ్ పాఠశాలలో 41.7 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. మండలంలో ప్రైవేట్ పాఠశాలలో చదివిన విద్యార్థులు మంచి మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంక్‌లు సాధించారన్నారు. ప్రైవేట్ పాఠశాలలో చదివిన విద్యార్థుల్లో సుశాంత్ 590 మార్కులు, మహానందికి చెందిన మరో విద్యార్థి మిద్దె మీనాసునంద 573 మార్కులతో మంచి ఉత్తీర్ణత సాధించారన్నారు.







మహానంది ఆదర్శ పాఠశాలలో మంచి మార్కులు సాధించిన వహిదా, లలిత, హిమసాయిలు

# వైసీపీ పాలనలో ముప్పై ఏళ్ళు వెనక్కి

**– అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు – నంద్యాల టీడీపీ అభ్యర్థి ఫరూక్**



టీడీపీ కార్యాలయంలో చేరికలు



క్రాంతినగర్‌లో చేరికల దృశ్యం



ప్రచారంలో ఫరూక్, ఫాజిల్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**
రాష్ట్రంలో వైసీపీ పాలనలో ముప్పై ఏళ్ళు వెనక్కి వెళ్ళామని టీడీపీ అభ్యర్థి ఫరూక్ అన్నారు. 22వ వార్డు క్రాంతినగర్‌లో తెలుగు రైతు ఉపాధ్యక్షుడు హరిబాబు ఆధ్వర్యంలో మిలిటరి శ్రీను తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనకు ఫరూక్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావులు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ కోసం కలసి వచ్చే ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నామన్నారు. ఎన్నికల్లో విజయం కోసం పని చేయాలన్నారు. అధికారంలోకి వచ్చాక తగిన గుర్తింపును ఇస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళని నమ్మిన పార్టీ తెలుగుదేశమన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి వర్గాన్ని సంతోషంగా ఉంచుతామన్నారు.

**పొన్నాపురం కాలనీ ఏర్పాటు తెలుగుదేశందే – ఫరూక్**

నంద్యాల శివారులో పొన్నాపురం కాలనీని ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. ఎన్టీఆర్ హయాంలో బసవతారక నగర్‌ను ఏర్పాటు చేసి నిరుపేదలకు ఇళ్ళను అందించామన్నారు. 19వ వార్డులో మున్నా, జగదీష్, నాగమద్దిలేటి, జనార్ధన్ ఆధ్వర్యంలో రాఘవ, మధు, కళ్యాణ్, నాగార్జున, తేజ, శివలింగం, సత్యంతోపాటు కళాకారుల కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఫరూక్, రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, తులసిరెడ్డిలు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఫరూక్ మాట్లాడుతూ పొన్నాపురాన్ని అభివృద్ధి చేశామన్నారు. వైసీపీ నాయకులకు అభివృద్ధి అంటే తెలియదన్నారు. కళాకారులకు పెద్ద పీట వేసింది టీడీపీ అన్నారు. సబ్సిడిలు, రాయితీలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో చింతల సుబ్బరాయుడు, ఖాజా, శంకర్, సురేష్, ముర్తుజావలి, జగదీష్, ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఇంటింటి ప్రచారంలో ఫరూక్, తనయుడు ఫాజిల్**

నంద్యాల పట్టణంలోని క్రాంతినగర్‌లో ఫరూక్, తనయుడు ఫాజిల్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫరూక్, ఫాజిల్ మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాలకు మంచి స్పందన వచ్చిందన్నారు. రాష్ట్రంలో టీడీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

సూర్య
మంగళవారం | 23 ఏప్రిల్ 2024

## చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

**– జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :**
ఎన్నికల నేపథ్యంలో జిల్లా చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండి కర్నాటక, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన మద్యం అక్రమంగా రవాణా కాకుండా చూడాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ అధికారులకు పలు సూచనలను అందించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రవీణ్‌కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రామ్మోహాణ్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణికంఠ, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## టిడిపి కంచుకోటలో బీటలు

**– టిడిపి నుండి 30కుటుంబాలు వైకాపాలోకి చేరిక**



వైకాపా పార్టీలో చేరిన టిడిపి కార్యకర్తలు

**కోసిగి మేజర్ న్యూస్:**
మండల కేంద్రమైన కోసిగిలో టిడిపికి కంచుకోటగా ఉన్న కొండగనిగేరి వీధినుండి 30కుటుంబాలు వైకాపా పార్టీలోకి చేరడంతో టిడిపి కంచుకోటలో బీటలు పడ్డాయని ఎమ్మెల్యే బాలనాగరెడ్డి, మురళీరెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే బాలనాగరెడ్డి, మురళీరెడ్డి సమక్షంలో 30కుటుంబాలకు సంబంధించిన నర్సన్న, వీరేష్, అలకూరయ్య, నర్సరెడ్డి, పెద్దంపయ్య, చిన్నంపయ్య, వీరేష్, తిక్కయ్య, కోసిగయ్య, వీరేష్ అనే తెలుగుదేశం కార్యకర్తలు వైకాపా పార్టీలోకి చేరడం జరిగింది. తెలుగుదేశంపార్టీ కంచుకోటగా ఉన్న కొండగనిగేరి వీధిలో సిసిరోడ్లు, మంచినీటి కొళాయిలు తెలుగుదేశం నాయకులు వేయలేదన్నారు. ఎమ్మెల్యే బాలనాగరెడ్డి తెలుగుదేశం కంచుకోట అయిన కొండగనిగేరి కాలనీకి సిసిరోడ్లు, కొళాయిలు ఏర్పాటుచేసి కాలనీ సమస్యలను పరిష్కరించారన్నారు. ఎమ్మెల్యే బాలనాగరెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను చూసి వైకాపా పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లవకుశ ఈరన్న, వైకాపా నాయకులు ప్రతాప్ పాల్గొన్నారు.

## ఇంటింటికి ప్రచారం

**కోసిగి మేజర్ న్యూస్:**
మండల కేంద్రమైన కోసిగిలో 9వ వార్డులో వైకాపా పార్టీ తరపున ముకుంద కృష్ణ, కొరివి నాగరాజు, గానిగి వీరస్వామి, కాంట్రాక్టర్ నాగరాజు ప్రచారం చేపట్టారు. సంక్షేమ పథకాలు అందినాయా..లేదా.. అంటూ అడిగి తెలుసుకున్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించిన ఘతన జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అలాగే కోసిగిని అభివృద్ధిబాటలో నడిపిస్తున్న ఎమ్మెల్యే బాలనాగరెడ్డిని ఓటువేసి గెలిపించాలని వారు కోరారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు లక్ష్మన్న, తిమ్మయ్య, హొళగుంద తిమ్మప్ప, పెద్ద ఉలిగయ్య, వడ్డే వీరేష్, అరికేరి వెంకటేష్ పాల్గొన్నారు.



ఇంటింటికి ప్రచారం చేసిన వైకాపా నాయకులు

# గెలుపు కోసం చెమటోడ్చుతూ ఇంటింటి ప్రచారాలు

**– ఎమ్మెల్యేకు తోడుగా సతీమణి శిల్పా నాగిని రవిసింగారెడ్డి**



పట్టణంలోని వార్డులో పర్యటిస్తూ మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**
సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మే 13వ తేదీన పోలింగ్ జరుగుతుండడంతో ఆయా పార్టీల నేతలు చెమటోడ్చుతూ గెలుపు కోసం పోరాటాలు సాగిస్తున్నారు. మండె ఎండలను సైతం లెక్కచేయకుండా నిర్విరామంగా తిరుగుతూ లెక్కలేనన్ని హామీలను గుప్పిస్తూ ఇంటింటి ప్రచారాల్లో మునిగితేలుతున్నారు. వైయస్సార్ పార్టీ తరపున నంద్యాల అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి తన ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేయగా, మరో పక్క ఆయన సతీమణి నాగిని రవిసింగారెడ్డి ఇంటింటి ప్రచారాల్లో పాల్గొంటూ తనదైన శైలిలో మహిళలను ఆకట్టుకుంటూ ఓటును అభ్యర్థిస్తున్నారు. నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి పట్టణంలోని 34వ వార్డులో మాజీ కౌన్సిలర్ నంద్యాల క్లస్టర్ అధ్యక్షుడు జాకీర్ హుశేన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జగనన్న మీ కోసం మీ సంక్షేమం కోసం ఎన్నోసార్లు బటన్ నొక్కాడని అయితే జగనన్న కోసం రాను ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండుసార్లు బటన్ నొక్కి రానున్న ఐదు సంవత్సరాల్లో జగనన్న మీ కోసం మీ సంక్షేమం కోసం బటన్ నొక్కేందుకు అవకాశం కల్పించాలని కోరారు. 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న 2024 ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 14సంవత్సరాలు అధికారంలో ఉన్న తాను ఏమి చేశాడో ప్రజలు గమనించాలన్నారు. నంద్యాల నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న ఎన్ఎండి ఫరూక్ 15సంవత్సరాలు మ్మెల్యేగా, 6 సంవత్సరాలు ఎమ్మెల్సీగా, 5శాఖలకు మంత్రిగా అధికారంలో ఉన్నా ప్రజలకు ఏమి చేశారో చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్, డీజిల్ ధరలు పెంచితే చంద్రబాబు రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం పెంచిందని అబద్దాలు చెప్పడం ఎంత సమంజసంగా ప్రజలు గ్రహించాలన్నారు. నంద్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిశోర్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, రాష్ట్ర డైరెక్టర్లు సునీత, చంద్రశేఖర్, శశికళ, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, రఫి, తదితరులు పాల్గొన్నారు.

9,28 వార్డుల్లో శిల్పా నాగినిరవిసింగారెడ్డి ఎన్నికల ప్రచారం:నంద్యాల పట్టణంలోని 9, 28వ వార్డుల్లో ఎమ్మెల్యే సతీమణి శిల్పా నాగినిరవిసింగారెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 9వ వార్డు కౌన్సిలర్ దండె నాగమ్మ, ఇన్‌చార్జి దండె సుధాకర్, 28వ వార్డులో వైస్ చైర్మన్ పాంషావలి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు రాష్ట్రంలో జగన్ నవరత్నాలను ప్రవేశపెట్టి కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు. నంద్యాల జిల్లాగా ఏర్పాటుకు, మెడికల్, కళాశాల, ఐటీఐ, మహిళా కళాశాల, ఉర్దూ కళాశాల ప్రజలకు అవసరమైన అన్ని మౌళిక వసతులు కల్పించారని తెలిపారు. ఎమ్మెల్యేగా శిల్పా రవిరెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దండె బొజ్జయ్య, దండె శ్రీను, పడకండ్ల సుబ్రమణ్యం, అన్వర్, అమీర్, మాబాషా, సుబ్బయ్య, సుధీర్, ప్రభుదాస్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి నాగిని రవిసింగారెడ్డి

# చంద్రబాబు పథకాలను రద్దు చేసిన జగన్

**–స్వయం ఉపాధి రంగాలకు పెద్ద పీఠ**
**– టిడిపి జిల్లా ప్రధాన కార్యద ర్శి ఫిరోజ్**

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**
గత ప్రభుత్వంలో ప్రజా సంక్షే మ పథకాలను రద్దు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డితో కలసి ఆయన 42వ వార్డులో జయరామిరెడ్డి, హుసేన్, మున్నా, సూరి, సజ్జు ఖాన్, హేమేష్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బైటిపేట తిరుపాల్ తెలుగుదేశం పార్టీలో చేరారు. ఫిరోజ్ మాట్లాడుతూ ప్రజా కష్టాలను తెలుసుకున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందిస్తామన్నారు. స్వయం ఉపాధి రంగాలకు పెద్ద పీట వేస్తామన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవిత ప్రమాణాలను పెంచుతామన్నారు. మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో ఫరూక్, శబరిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, శ్రీనివాసరావు, నాగరాజారావు, శ్రీను, ఆంజనేయులు, పబ్బతి రవికుమార్, వెంకటేశ్వర్లు, రాచమడుగు చంద్, సుందరం, గురు, దండు మురళి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**పన్నులు తగ్గిస్తాం – సంక్షేమం పథకాలు అందిస్తాం – ఫిరోజ్**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. రెండవ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జాకీర్, ఖాదర్, జయరాం, హరి ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు



ఫిరోజ్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం



ప్రచారం నిర్వహిస్తున్న ఖలీల్

వివరించారు. రాష్ట్రంలో పెంచిన పన్నులను, చార్జీలను తగ్గిస్తామన్నారు. చెత్త పన్నును రద్దు చేస్తామన్నారు. ఐదేళ్ళ పాలనను చేదు, కారంతో జగన్ నింపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నంద్యాల నగరాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. నేరాల నియంత్రణకు ప్రత్యేక రక్షణ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**పేద ప్రజల్లో వెలుగులు నింపుతాం – ఖలీల్**
రాష్ట్రంలో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామని ఎన్ఎండి ఖలీల్ అన్నారు. 24వ వార్డులోని నూనెపల్లె, ఉప్పరిపేట, ప్రభుత్వ ఆసుపత్రి, ఏకలవ్యనగర్‌లో సాయిరాం, జ్యోతి, రాయల్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగ భృతి రూ. 3 వేలు అందిస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అందిస్తామన్నారు. నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్, ఎంపి అభ్యర్థి శబరిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు, సాయినాథ్, సుంకన్న, జనార్ధన్, హరి, జాకీర్, హుసేన్, పబ్బతి రవికుమార్, షబ్బీర్, మాబాష, శ్రీనివాస ఆచారి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలోకి జోరందుకున్న చేరికలు : కప్పుతున్న కండువాలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్**

:నంద్యాల పట్టణంలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది వైసీపీలోకి చేరికలు జోరందుకున్నాయి. 3వ వార్డు మాజీ కౌన్సిలర్ గౌస్ మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, మాజీ ఏపీపీఎస్సీ మెంబర్ డాక్టర్ నౌమాన్ సమక్షంలో గౌస్ వైసీపీలో చేరారు. ఈసందర్భంగా శిల్పా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి 21సంవత్సరాలు అధికారం అనుభవించి నంద్యాలకు ఒక్క మంచి పని కూడా చేయ క రోనా సమయంలో ఇబ్బందులు పడుతుంటూ పట్టించుకోకుండా ఇంటికే పరిమితం కావడం, అదే విధంగా చంద్రబాబు ఒక్కడుగా గెలిచే అవకాశం లేక పొత్తుల కోసం పాకులాడుతూ బీజేపీ, జనసేన పార్టీలతో పొత్తు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. కౌన్సిలర్ గౌస్ టీడీపీ నుంచి వైసీపీలో చేరడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఒక కుటుంబ సభ్యుడు తన సొంత ఇంటికి వచ్చిన అంతగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు వెంకటరెడ్డి, సూరజ్ రామిరెడ్డిలు పాల్గొన్నారు.

టీడీపీ ఫరూక్ అనుచరులు వైసీపీలో చేరిక: నంద్యాల టీడీపీ అభ్యర్థి ఫరూక్ ముఖ్య అనుచరులైన షోహైల్ రానా, మహబూబ్‌బాషాలతో సహా 300మంది టీడీపీ కార్యకర్తలు వైయస్సార్ సీపీ నాయకుడు గన్నీకరీం ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి వారి రాజకీయాల లబ్ధి కోసం ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు అనేక కార్యక్రమాలను చేసిన వీరంతా టీడీపీ చేస్తున్న మోసాన్ని పసిగట్టి వైసీపీలోనే తమకు న్యాయం జరుగుతుందని నమ్మి పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. కూటమి అస్తవ్యస్తంగా మారిందన్నారు. జనసేన నుంచి వందలాది మంది కార్యకర్తలు, నాయకులు వైసీపీలోకి రావడం జరిగిందని పొత్తులతో ఉన్న టీడీపీ, జనసేన కార్యకర్తలను విస్మరించడం వారి మనసులను బాధపెట్టడం జరిగిందన్నారు. ఈసందర్భంగా వైయస్సార్ పార్టీలోకి వచ్చిన వారు



వైసీపీలో చేరిన మాజీ కౌన్సిలర్ గౌస్

మాట్లాడుతూ గత ఐదేళ్ళ టీడీపీ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశానని అయితే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బీజేపీ పార్టీతో పొత్తులు పెట్టుకోవడం దుర్మార్గమైన చర్యగా తెలిపారు. ఇది ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు నష్టం జరుగుతుందన్నారు. ఈ కూటమిని బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

టీడీపీ, జనసేన సైనికులు వైసీపీలో చేరిక:నంద్యాలలో రోజు రోజుకు జనసేన, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు వైసీపీ వైపు పరుగులు తీస్తున్నారు. ఇటీవల జనసేన నుండి వైసీపీలో విశ్వనాథ్, వందలాది మంది కార్యకర్తలు చేరడం జరిగిందని విశ్వనాథ్ మరింత వేగం పెంచి తనతో ఉన్న మరో 200మంది జన సైనికులను సోమవారం మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైయస్సార్‌లో చేరారు. వీరందరికీ శిల్పా మోహన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పారు. అలాగే 9వ వార్డు టీడీపీ నుంచి వైసీపీలోకి భారీగా చేరారని తెలిపారు. 9వ వార్డు నుంచి సిఎంఎస్ఈ డైరెక్టర్ కలాం ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో 100 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలోకి చేరడం జరిగింది. జగన్మోహన్‌రెడ్డి మరోసారి సీఎంగా అధికారం చేపట్టాలంటే నంద్యాల ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న శిల్పా రవిని, ఎంపీగా పోటీ చేస్తున్న పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు.




శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరిన షోహైల్ రానా, మహబూబ్‌బాషాలకు కండువా కప్పుతున్న దృశ్యం



టీడీపీ, జనసేన సైనికులు వైసీపీలో చేరిన దృశ్యం

# రెండు దశాబ్దాల చరిత్ర తిరుగరాస్తాం

## టీడీపీ అభ్యర్థి గిత్త జయసూర్య
## – టీడీపీ అభ్యర్థి గిత్త జయసూర్య నామినేషన్

**నందికోట్కూరు, మేజర్‌న్యూస్ :**

రెండు దశాబ్దాలుగా నందికోట్కూరు నియోజక వర్గంలో టీడీపీ జెండా ఎగురలేదని ఈ ఎన్నికలలో టీడీపీ జెండా ఎగురవేసి చరిత్ర తిరుగరాస్తామని నందికోట్కూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య అన్నారు. సోమవారం టీడీపీ, జనసేన, బీజేపిల ఉమ్మడి అభ్యర్థి గిత్త జయసూర్య నామినేషన్ వేశారు. ఎటువంటి హంగు హార్భాటాలు లేకుండా అల్లూరు గ్రామం నుంచి నేరుగా తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఆయన వెంట మాండ్ర సోదరులు నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి, మాండ్ర లింగారెడ్డి, మునాఫ్, రామయ్యలు ఉన్నారు. అల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టీడీపీ అభ్యర్థి గిత్త జయసూర్య మాట్లాడుతూ మా నాయకుడు మాండ్ర శివానందరెడ్డి సామాన్య కార్యకర్తనైన నాకు అండగా నిలిచాడని, ఆయన నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయ్యనని అన్నారు. సామాన్యుడి టీడీపీ టికెట్ ఇచ్చినందుకు ఆ పార్టి అధినేత చంద్రబాబునాయుడుకు మా నాయకుడు మాండ్ర శివానందరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక్క అవకాశం అని చెప్పి అధికారం చేజిక్కించుకున్నాక జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలపై మోయలేని భారం మోపి ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ఘనుడు అని విమర్శించారు. పేదలకు ఇల్లు కట్టిస్తాం అని చెప్పి గ్రామాలకు దూరంగా నివాసయోగ్యం కానీ చోట ఇచ్చావని ఆరోపించారు. గత



నామినేషన్ సమర్పిస్తున్న టీడీపీ అభ్యర్థి గిత్త జయసూర్య

ఎన్నికలప్పుడు నందికోట్కూరు పర్యటనలో నందికోట్కూరును నందనవనంగా మారుస్తానని చెప్పి ముఖ్యమంత్రి అయ్యాక నందికోట్కూరు గుర్తుకు రాలేదా జగన్‌మోహన్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకతాయిలకు జైలుశిక్ష

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :**

మహానంది పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మడపల్లె మలుపు వద్ద రహదారిలో అసభ్యంగా ప్రవర్తిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించిన ముగ్గురు యువకులకు వారంరోజులు జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. మహానంది మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గూండా మధు, జమాన్‌మధు, వెంకటరమణలు పూటుగా మద్యం సేవించి ప్రజాశాంతికి భంగం కలిగేలా ప్రవర్తిస్తుండగా మహానంది పోలీసులు అరెస్టు చేసి నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రాంభూపాల్‌రెడ్డి ఎదురుగా హాజరుపరిచారు. ముగ్గురికి జడ్జి వారం రోజులు జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

# ఆకతాయిలకు ఏడురోజుల జైలు శిక్ష

**మహానంది, మేజర్‌న్యూస్ :**

మహానంది మండలంలో రోడ్డు వెంట వెళ్తున్న వారిపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఆకతాయిలకు ఏడురోజుల శిక్ష పడినట్లు మహానంది ఎస్సై నాగేంద్రప్రసాద్ తెలిపారు. మండలంలోని బొల్లవరం గ్రామానికి చెందిన గుండా మధు, తమ్మడపల్లె గ్రామానికి చెందిన బత్తిన అశోక్, నందవరం మండలం పలుకూరు గ్రామానికి చెందిన జమాను మధు అరెస్ట్ చేసి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా వారికి జడ్జి ఏడురోజులు జైలు శిక్ష విధించారన్నారు. వీరు గంగమ్మ దేవాలయం వద్ద మద్యం సేవించి కేకలు వేస్తూ, ఇలలు వేస్తూ అసభ్యకర పదజాలంతో దూషించడంతో ప్రజలు అసహనానికి గురై ఫిర్యాదు చేయగా విచారణ చేసి స్పెషల్ రిపోర్టు ద్వారా చార్జిషీట్ దాఖలు చేయడం జరిగిందన్నారు. వారిని కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ రాంభూపాల్‌రెడ్డి ఈ శిక్ష విధించారన్నారు.

# మాయల మరాఠి చంద్రబాబు

## – నమ్మి మోసపోవద్దు – ఎమ్మెల్యే, ఎంపి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, ఎంపి

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్:**

చంద్రబాబు మాయల మరాఠి అని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి, ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి అన్నారు. చంద్రబాబు మాటలు నమ్మి మోసవద్దని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గోస్పాడు మండలంలోని వైసీపీ నాయకులు ప్రహ్లాదరెడ్డి, పి.పి.మదుసూదన్‌రెడ్డి, ఎంపిపి ఆర్థర్ సైమన్ ఆధ్వర్యంలో పర్యటించారు. ఎంపి, ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓట్లు వేయాలని కోరారు. గతంలో ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధిని చేసి చూపించామన్నారు. ఓట్లు అడిగే హక్కు వైసీపీకీ మాత్రమే ఉందన్నారు. అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ పథకాల నగదును నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశామన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలు అందుకోవాలంటే జన్మభూమి కమిటిల సిఫారస్‌లు అవసరమయ్యేవన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. కరోనా కష్టకాలంలో వాలంటీర్ల సేవలను ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వీరారెడ్డి, మురళి, మధు, సుబ్రమణ్యం, కిశోర్, శివారెడ్డి, డా. శశికళారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరిగి సొంత గూటికి నంద్యాల పట్టణంలోని హరిజనవాడకు చెందిన ప్రజలు జెసిఎస్ కన్వీనర్ దాల్‌మిల్లు అమీర్ ఆధ్వర్యంలో తిరిగి సొంత గూటికి చేరారు. రెండురోజుల క్రితం టీడీపీలో చేరారని, అక్కడి నాయకుల తీరు నచ్చక తిరిగి వైసీపీలోకి వచ్చారని అమీర్ తెలిపారు. మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీలో అందరిని సమాన దృష్టితో చూస్తామన్నారు. టీడీపీలో నేతల తీరు నచ్చక వైసీపీలోకి వలసలు వస్తున్నారన్నారు. ఎన్నికల్లోపు తెలుగుదేశం పార్టీ ఖాళీ అవుతుందన్నారు. కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా చూసుకుంటామన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే శిల్పా రవి, ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, చోటు, రవి, మహేష్, వినోద్, సాయి, ప్రసన్న లక్ష్మి, నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.




మాట్లాడుతున్న మాజీ మంత్రి

### మంత్రి బుగ్గన మాస్ ర్యాలీ

# అట్టహాసంగా మంత్రి బుగ్గన నామినేషన్



- వేలాదిగా తరలివచ్చిన వైసిపి శ్రేణులు..
- డోన్‌లో కదం తొక్కిన బుగ్గన సైన్యం..
- మళ్ళీ మేమే, హ్యాట్రిక్ పక్కా అంటూ నినాదాలు..
- టార్గెట్ మెజార్టీనే అంటున్న క్యాడర్...

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** సోమవారం ఆర్థిక మంత్రి బుగ్గన నామినేషన్ కార్యక్రమం డోన్ పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగింది. డోన్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి తో కలిసి వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి మహేశ్వర్ రెడ్డి కి నామినేషన్ పత్రాలను అందజేశారు. డోన్ అసెంబ్లీ నుంచి వరుసగా మూడోసారి వైసిపి అభ్యర్థిగా బుగ్గన పోటీ చేయనున్నారు. నామినేషన్ అనంతరం నియోజకవర్గంలోని నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులతో కలిసి పట్టణంలో మంత్రి బుగ్గన విజయోత్సవ ర్యాలీని తలపించేలా మాస్ ర్యాలీ నిర్వహించారు. మంత్రి స్వగృహం నుంచి మొదలైన ర్యాలీ తారకరామా నగర్, ఇంద్రనగర్ మీదుగా పాత బస్టాండ్ నుండి గాంధీ సర్కిల్ దగ్గరకు చేరుకుంది. ర్యాలీగా వచ్చిన బుగ్గనకు అడుగడుగునా ప్రజలు జన నీరాజనాలు పలికారు. తమ అభిమాన నాయకునికి మహిళలు మంగళ హారతులు ఇచ్చి ఆశీర్వదించారు . బండలు పగిలే ఎండలు సైతం వైసిపి శ్రేణుల సమరోత్సాహాన్ని నిలువరించలేకపోయాయి. వైసిపి జెండాలు భుజాన ఎత్తుకొని జగన్, బుగ్గన పాటలకు కార్యకర్తలు చిందులు తొక్కారు. కొలహలంగా జరిగిన ర్యాలీలో వైసీపీ శ్రేణులు కాల్చిన బాణాసంచాతో డోన్ దద్దరిల్లింది. ర్యాలీ తో పురవీధులన్నీ జనం తో కిక్కిరి సాయి. బహిరంగ సభ దగ్గర ఏర్పాటు చేసిన కళాకారుల నృత్యాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బుగ్గన నామినేషన్ కార్యక్రమంలో బుగ్గనత నాయుడు బుగ్గన అర్జున్ రెడ్డి, బుగ్గన సంజీవరెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ టీఈ చిన్న కేశవయ్య గౌడ్ ,డోన్ జడ్పిటిసి బద్దల రాజ్ కుమార్, డోను బేతంచర్ల ఎంపీపీలు రేగటి రాజశేఖర్ రెడ్డి ,బుగ్గన నాగభూషణం రెడ్డి,డోన్, బేతంచర్ల మున్సిపల్ చైర్మన్లు సప్తశాల రాజేష్, చలం రెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు బాబుల్ రెడ్డి, ముర్తుజావలి, బో రెడ్డి శ్రీరామ్ రెడ్డి, మెట్టు వెంకటేశ్వర రెడ్డి ,పెద్దపుజర్ల భాస్కర్ రెడ్డి ,చిన్న పూజర్ల రామచంద్రారెడ్డి ,నాగభూషణం రెడ్డి, విశ్వనాథ రెడ్డి, మల్లంపల్లి రామచంద్రుడు, పోస్ట్ ప్రసాద్ కౌన్సిలర్ టిఈ దినేష్ గౌడ్, కురుకుంది హరి, ఆర్. ఈ.రాజవర్ధన్ ,ప్యాపిలి చిన్న సుంకయ్య, గడ్డం భువనేశ్వర్ రెడ్డి, ఎర్రగుంట్ల పల్లె వెంకటేశ్వర రెడ్డి ,సోమేశ్ యాదవ్, బోరెడ్డి పుల్లారెడ్డి ,మల్యాల భాస్కర్ రెడ్డి ,శ్రీనివాసరెడ్డి ,దోర్రెపల్లి చిరంజీవి, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు మహేశ్వరరెడ్డి, మల్లికార్జున రెడ్డి, సాదిక్, మౌలాబి ,చలం వెంకటేశ్వరమ్మ, సుమలత, బుర్రు రమాదేవి ,కటిక వేణు, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్లు కుమ్మరి రాజు, వైయస్సార్ రఫీ, లెక్చరర్ చంద్ర ,శుభం విల్లాస్ ప్రశాంత్ ,సుభాన్, క్వాలిటీ అబ్దుల్లా, కొండపేట సతీష్, మహేంద్ర నాయుడు, డీలర్ కృష్ణ ,మేడారఘు, వడ్డెరంగస్వామి ,డిఆర్ రాజా, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రోహం నడుమ కాటసాని రాంభూపాల్‌రెడ్డి

- కార్యకర్తలతో అట్టహాసంగా భారీ ర్యాలీ
- భారీ గజమాలతో కాటసానిని సన్మానించిన అభిమానులు



భారీ గజమాలతో కాటసాని రాంభూపాల్‌రెడ్డి సన్మానిస్తున్న అభిమానులు



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** పాణ్యం నియోజక వర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి నామినేషన్ కార్య క్రమం భారీ జన సందోహం నడుమ జరిగింది. తన నివాసంలో సర్వమత ప్రార్థనలు చేశారు. కల్లూరు పరిధిలోని తన నివాసం నుంచి కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ చెన్నమ్మ సర్కిల్ నుంచి ఇందిరమ్మ కట్ట, వక్కెరవాగు, ఈద్గా, ఆనంద్‌టాకీస్, స్విమ్మింగ్‌పూల్, కిసాన్‌ఘాట్, ధర్నా చౌక్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ సాగింది. అనంతరం పాణ్యం ఎన్నికల రిట ర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యకు కుటుం బ సభ్యులతో కలిసి కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఒక సెట్ నామి నేషన్ వేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే తమ విజయానికి నాంది పలుకుతాయన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. జిల్లాలో వైసీపీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ తప్పక విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు కలెక్టరేట్ వద్ద అభిమానులు కాటసానికి భారీ గజమాలతో సత్కరించారు.



22కెఎన్ఎల్30: నామినేషన్ దాఖలు చేస్తున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

### కర్నూలు పార్లమెంటు

# టీడీపీ ఎంపీ అభ్యర్థిగా రెండో దఫా

### నామినేషన్ దాఖలు చేసిన బస్తిపాటి నాగరాజు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు పార్లమెంటు టీడీపీ ఎంపీ అభ్యర్థిగా సోమవారం బస్తిపాటి నాగరాజు రెండో దఫా నామినేషన్ దాఖలు చేశారు. నగరంలోని జిల్లా టీడీపీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బీటీనాయుడు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు, పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థులు టీజీ భరత్, కేఈ శ్యామ్‌కుమార్‌లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారి జి.సృజనకు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం బస్తిపాటి నాగరాజు మీడియాతో మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఎప్పుడూ లేని విధంగా ఈసారి పార్లమెంటు స్థానంతోపాటు ఏడు అసెంబ్లీ స్థానాలను భారీ మెజార్టీతో గెలవబోతున్నామన్నారు. రాక్షస పాలన సాగిస్తున్న జగన్‌కు మరో అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తాడని ఆరోపించారు. జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్రాను. ప్రతిసారి 130సార్లు బటన్ నొక్కాను అని చెబుతున్న జగన్‌కు ఎన్నికల్లో అందరూ ఒకేసారి సైకిల్ బటన్ నొక్కి జగన్‌ను ఇంటికి పంపాలన్నారు. సొంత చెల్లెలు తన అన్నకు ఓటు వేయవద్దని ప్రచారం చేస్తుండటం జగన్ అరాచక పాలనకు నిదర్శమని విమర్శించారు.



ర్యాలీగా వస్తున్న దృశ్యం

### అట్టహాసంగా టిడిపి అభ్యర్థి

# భూమా అఖిలప్రియ నామినేషన్

- పెద్ద ఎత్తున తరలివచ్చిన టిడిపి-జనసేన- బిజెపి శ్రేణులు

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్:** ఆళ్లగడ్డ తాలూకా టిడిపి అభ్యర్థిగా సోమవారం భూమా అఖిలప్రియ నామినేషన్ వేశారు. 134 ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి మల్లికార్జున్ రెడ్డికి భూమా అఖిల ప్రియ నామినేషన్ పత్రాలను అందజేశారు. అంతకుముందుగా అఖిల ప్రియ తన స్వగృహం వద్ద నుంచి ప్రత్యేక వాహనంపై ర్యాలీగా ఆర్వో కార్యాలయం వరకు రావడం జరిగింది. పెద్ద ఎత్తున టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు ర్యాలీలో పాల్గొన్నారు. నామినేషన్ కార్యక్రమంలో అఖిలప్రియ భర్త భార్గవరామ్, తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, ఇరిగెల సోదరులు, జున్ను ప్రసాద్ రెడ్డి, పెసర వాయి చాంద్ బాషా, బిజెపి లక్ష్మిరెడ్డి, కేంద్ర కాటన్ బోర్డు మాజీ సభ్యులు చింతకుంట శ్రీనివాసరెడ్డి అలియాస్ వాసు, గంగుల పృధ్వీరాజ్ కుమార్ రెడ్డి, ప్రహ్లాద రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బివి రామిరెడ్డి, డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి, సింగం భరత్ రెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ భాష, మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా, కాంట్రాక్టర్ నన్నే బాయ్ గారి జిలాని, చాగలమర్రి మాజీ సర్పంచ్ ఆన్సర్ భాష, మండల కన్వీనర్లు నరసింహారెడ్డి, కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కూడాల నారాయణరెడ్డి ,రంగనాయకులు, శేఖర్ భూమా బ్రహ్మానందరెడ్డి, భూమా సందీప్ రెడ్డి, సిద్ధి సత్యం తదితర నాయకులు పాల్గొన్నారు.



నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేస్తున్న అఖిలప్రియ

